# పెన్ పవర్

11th YEAR ANNIVERSARY

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 10 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : తాడేపల్లిగూడెం శుక్రవారం 21 నవంబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 10 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM FRI 21 NOVEMBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur


# ముగిసిన జగన్ విచారణ

## ఆరేళ్ల తర్వాత నాంపల్లి సీబీఐ కోర్టుకు..

- అక్రమాస్తుల కేసులో విచారణ ఎదుర్కొంటున్న మాజీ సీఎం
- హాజరు మినహాయింపు ఇవ్వాలని కోరిన జగన్
- సాధ్యం కాదన్న సీబీఐ కోర్టు
- ప్రతి విచారణకు వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశం
- మరోసారి విచారణను వాయిదా వేసిన న్యాయమూర్తి
- నిమిషాల వ్యవధిలోనే ముగిసిన విచారణ... సీబీఐ కోర్టు నుంచి లోటస్ పాండ్ కు చేరుకున్న జగన్
- అక్రమాస్తుల కేసులో సీబీఐ కోర్టుకు హాజరైన వైఎస్ జగన్
- ఏ1గా పిలవగానే కోర్టు హాల్లోకి వెళ్లి సంతకం చేసిన వైనం
- విచారణ అనంతరం లోటస్ పాండ్ నివాసానికి తిరుగుపయనం





**పెన్ పవర్ డెస్క్:**ఆదాయానికి మించిన అక్రమాస్తుల కేసులో వైసీపీ అధినేత జగన్ హైదరాబాద్‌లోని నాంపల్లి సీబీఐ కోర్టుకు హాజరయ్యారు. కోర్టు ప్రాంగణంలోకి వెళ్లిన తర్వాత జగన్ తొలుత వెయిటింగ్ గదిలోకి వెళ్లారు. విచారణ ప్రారంభం కాగానే, కోర్టు సిబ్బంది 'ఏ1 వైఎస్ జగన్మోహన్ రెడ్డి' అని పిలిచారు. వెంటనే ఆయన కోర్టు హాల్లోకి ప్రవేశించి, న్యాయమూర్తికి నమస్కరించారు. అనంతరం, న్యాయమూర్తి సూచన మేరకు హాజరు పట్టికలో సంతకం చేశారు. ఈ ప్రక్రియ ముగిసిన వెంటనే జగన్‌ను కోర్టు నుంచి వెళ్లేందుకు జడ్జి అనుమతించారు. విచారణ సందర్భంగా జగన్ ను జడ్జి ఎలాంటి ప్రశ్నలు అడగలేదు. కేవలం ఆయన హాజరును మాత్రమే జడ్జి పరిగణనలోకి తీసుకుని, సంతకం చేయించుకుని పంపించి వేశారు. రాబోయే రోజుల్లో పిటిషన్లపై విచారణ జరగనుంది.

కాగా, ఈ కేసులో జగన్ తదుపరి విచారణకు ఎప్పుడు హాజరు కావాలనే అంశంపై న్యాయస్థానం త్వరలో నిర్ణయం తీసుకోనుంది. మరోవైపు, కోర్టు నుంచి బయటకు వచ్చిన జగన్, నేరుగా హైదరాబాద్‌లోని తన నివాసమైన లోటస్ పాండ్‌కు వెళ్లారు. లోటస్ పాండ్ వద్దకు అప్పటికే పెద్ద సంఖ్యలో వైసీపీ శ్రేణులు చేరుకున్నాయి. లోటస్ పాండ్ లోకి కేవలం కొద్ది మంది కీలక నేతలు మాత్రమే వెళ్లారు. వీరితో జగన్ గంటన్నర పాటు చర్చలు జరిపే అవకాశం ఉన్నట్టు సమాచారం. తెలంగాణకు చెందిన వైసీపీ కీలక నేతలు కూడా జగన్ ను కలవనున్నారు. హైదరాబాద్ నుంచి జగన్ బెంగళూరుకు వెళ్లే అవకాశం ఉన్నట్లు సమాచారం. మరోవైపు, మీడియాతో జగన్ మాట్లాడతారా? అనే అంశంపై ఆసక్తి నెలకొంది.

# మావోయిస్టుల రహిత రాష్ట్రంగా ఏపీ



- దేవ్ జీ తదితరులు తమ కస్టడీలో లేరు
- లొంగిపోతే పునరావసం
- రెండు రోజుల్లో 13 మంది ఎన్కౌంటర్ 50 మంది అరెస్ట్
- ఆపరేషన్ సంభవ్ కొనసాగుతుంది
- రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా

**అల్లూరి జిల్లా ప్రతినిధి, పెన్ పవర్, నవంబర్ 20:**కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా మావోయిస్టు రహిత రాష్ట్రంగా ఉండేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డిజిపి హరీష్ కుమార్ గుప్తా స్పష్టం చేశారు.మారేడుమిల్లి లో మావోయిస్టుల - పోలిసుల ఎదురుకాల్పుల నేపథ్యంలో ఆయన గురువారం అల్లూరి జిల్లా రంపచోడవరం లో పర్యటించారు.ఆంధ్రప్రదేశ్ పోలీస్

వివరాలు 2లో..



# చేయడానికి పనులు ఉండవు, డబ్బుకు విలువ పోతుంది

## ఎలాన్ మస్క్ సంచలన వ్యాఖ్యలు




- భవిష్యత్తులో ఉద్యోగాలు ఆప్షనల్ అవుతాయన్న ఎలాన్ మస్క్
- ఏఐ, రోబోల వల్ల డబ్బుకు కూడా విలువ ఉండదని కీలక వ్యాఖ్యలు
- పేదరికాన్ని ఏఐ, హ్యుమనాయిడ్ రోబోలు పూర్తిగా రూపుమాపుతాయని జోస్యం

వివరాలు 2లో..

# కేంద్రంపై సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ఫైర్



- కోర్టు తీర్పులకు వ్యతిరేకంగా చట్టాలు తేవడంపై అసహనం
- పార్లమెంట్ కు ఆ అధికారం లేదన్న చీఫ్ జస్టిస్
- ట్రైబ్యునళ్ల సంస్కరణ చట్టాన్ని తప్పుబట్టిన సీజేఐ

**పెన్ పవర్ డెస్క్:**కోర్టు తీర్పులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం చట్టాలు తీసుకురావడాన్ని అత్యున్నత న్యాయ స్థానం తప్పుబట్టింది. కోర్టు తీర్పులను పక్కనబెట్టే అధికారం పార్లమెంట్ కు లేదని పేర్కొంది. ఈమేరకు 2021 లో

వివరాలు 2లో..

# ముఖ్యమంత్రిగా 10వ సారి ప్రమాణస్వీకారం చేసిన నితీశ్ కుమార్...

## హాజరైన మోదీ, చంద్రబాబు

- పాట్నాలో జరిగిన ప్రమాణస్వీకార కార్యక్రమం
- నితీశ్‌తో పాటు 27 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం
- సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హాలకు ఉప ముఖ్యమంత్రి పదవులు

వివరాలు 2లో..



# బిహార్ ఎన్నికల్లో ఓటమి.. ప్రశాంత్ కిశోర్ మౌనవ్రతం

- ఎన్నికల్లో ఓటమి... మౌన దీక్ష చేపట్టిన ప్రశాంత్ కిశోర్
- బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమి నేపథ్యంలో ప్రశాంత్ కిశోర్ మౌన దీక్ష
- పశ్చిమ చంపారన్‌లోని గాంధీ ఆశ్రమంలో ఒక రోజు పాటు దీక్ష
- మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులర్పించి దీక్ష ప్రారంభం
- మూడేళ్ల క్రితం ఇదే ప్రాంతం నుంచి పాదయాత్ర మొదలుపెట్టిన పీకే

వివరాలు 2లో..



# గతేడాది 31 కోట్ల మంది మహిళలపై లైంగిక దాడులు!

- ప్రపంచవ్యాప్తంగా ప్రతి ముగ్గురిలో ఒకరు హింసకు బాధితులే
- రెండు దశాబ్దాలుగా హింస నివారణలో పురోగతి నామమాత్రం
- భాగస్వామి చేతిలో 1.25 కోట్ల మంది బాలికలు హింసకు గురి




**పెన్ పవర్ డెస్క్:**మహిళలపై హింస ప్రపంచవ్యాప్తంగా అత్యంత తీవ్రమైన మానవ హక్కుల ఉల్లం ఘనగా కొనసాగుతోందని, ఈ సమస్య పరిష్కారంలో గత రెండు దశాబ్దాలుగా చెప్పుకోదగ్గ పురోగతి లేదని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) ఆందోళన వ్యక్తం చేసింది. నవంబర్ 25న అంతర్జాతీయ మహిళా హింసా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం విడుదల చేసిన నివేదికలో అనేక దిగ్భ్రాంతికర విషయాలను వెల్లడించింది.గడిచిన 12 నెలల్లో ప్రపంచవ్యాప్తంగా 31.6 కోట్ల మంది మహిళలు, 1.25 కోట్ల మంది కౌమార బాలికలు లైంగిక హింసకు గురయ్యారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ముగ్గురు మహిళల్లో ఒకరు (దాదాపు 84 కోట్ల మంది) తమ జీవితకాలంలో భాగస్వామి ద్వారా గానీ, ఇతరుల వల్ల గానీ హింసను ఎదుర్కొన్నారని, 2000 సంవత్సరం నుంచి ఈ సంఖ్యలో పెద్దగా మార్పు లేదని నివేదిక పేర్కొంది.15-19 ఏళ్ల వయసున్న బాలికల్లో 16 శాతం మంది (1.25 కోట్లు) తమ భాగస్వామి చేతిలో శారీరక లేదా లైంగిక హింసకు గురైనట్లు తేలింది. భాగస్వామి

వివరాలు 2లో..

# విద్యార్థుల చేతిలోనే భవిష్యత్తు, కష్టపడితేనే విజయం మీ సొంతం

- విజన్‌తో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చన్న నారా భువనేశ్వరి
- 2వ రోజు కుప్పం నియోజకవర్గం పర్యటనలో నారా భువనేశ్వరి
- కస్తూర్బా పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేసిన భువనేశ్వరి
- విద్యార్థులతో కలిసి ఆటోలో ప్రయాణం

వివరాలు 2లో..




# సీబీఐ కోర్టులో జగన్, సునీత.. ఎదురుపడ్డా మాటల్లేవ్, పలకరింపుల్లేవ్!

- నాంపల్లి సీబీఐ కోర్టులో ఎదురుపడిన జగన్, సునీత
- అక్రమాస్తుల కేసు విచారణకు హాజరైన జగన్
- వివేకా హత్య కేసు పిటిషన్‌పై విచారణకు వచ్చిన సునీత



**పెన్ పవర్ డెస్క్:** హైదరాబాద్‌లోని నాంపల్లి సీబీఐ కోర్టులో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసుకు సంబంధించి ఆయన కుమార్తె డాక్టర్ సునీత, అక్రమాస్తుల కేసు విచారణ నిమిత్తం వైసీపీ అధినేత ఒకే సమయంలో కోర్టుకు హాజరయ్యారు. అయితే, కోర్టు ప్రాంగణంలో ఎదురుపడినప్పటికీ జగన్ తన సోదరి సునీతను పలకరించకుండానే వెళ్లిపోవడం గమనార్హం.వివరాల్లోకి వెళితే, వివేకా హత్య కేసులో సీబీఐ దర్యాప్తును కొనసాగించాలన్న

వివరాలు 2లో..

# ఈ నెల 24 నుంచి రైతన్నా,మీకోసం

## 10 వేలమందితో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

- వ్యవసాయంలో పంచ సూత్రాలపై ఏడు రోజులపాటు కార్యక్రమాలు
- అగ్రిటెక్‌పై రైతుల్లో చైతన్యం తీసుకువద్దామని పిలుపు
- వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులతో టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు

వివరాలు 2లో..



# ఈ నెల 24 నుంచి రైతన్నా,మీకోసం

వ్యవసాయ రంగంలో సమూల మార్పుల ద్వారా సాగును లాభసాటిగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలను చేపడుతోంది. ఇందులో భాగంగా పంచ సూత్రాల ద్వారా రైతులకు మేలు చేసే కార్యక్రమాలపై దృష్టి సారించింది. ఈ క్రమంలో ఈ నెల 24 నుంచి కార్యక్రమాలు చేపట్టనుంది. 24వ తేదీ నుంచి 29వ తేదీ వరకు ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రతి రైతు ఇంటికి వెళ్లనున్నారు. డిసెంబర్ 3వ తేదీన రైతు సేవా కేంద్రాల పరిధిలో వర్క్‌షాపులు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ రంగాలు, మార్కెటింగ్ శాఖ అధికారులు పాల్గొననున్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులతో పాటు రైతు సేవా కేంద్రాల సిబ్బందితో సహా 10 వేల మందితో ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్నదాతల సంక్షేమం కోసం, సాగు విధానంలో తీసుకురావాల్సిన మార్పులపై ముఖ్యమంత్రి ప్రకటించిన పంచ సూత్రాలపై రైతులకు అవగాహన కల్పించే అంశంపై టెలీకాన్ఫరెన్స్‌లో ఆయా శాఖలకు దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు రాష్ట్రంలో క్షేత్ర స్థాయిలో నిర్వహించాల్సిన కార్యక్రమాలకు సంబంధించిన షెడ్యూల్ ప్రకటించారు. ఈ కార్యక్రమానికి 'మీకోసం రైతన్నా' పేరుతో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రైతు సేవా కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది ఈ కార్యక్రమంలో కీలక భూమిక పోషించనున్నారు.

ఈ సందర్భంగా టెలీకాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ "గత 7 నెలలుగా రైతులను, వ్యవసాయాన్ని ముందుకు తీసుకువెళ్తున్నాం. ఇప్పటికే అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ కింద దాదాపు 46.50 లక్షల మందికి పైగా రైతులకు రెండు విడతలుగా రూ.14 వేలు జమ చేశాం. రెండు విడతల్లో కలిపి రూ.6,310 కోట్లు రైతులకు చెల్లించాం. బిందు సేద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. పొలం పిలుస్తోంది కార్యక్రమం కూడా చేపట్టాం. ఇలాంటి వాటితో పాటు వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేయడం ద్వారా అన్నదాతలకు మరింత మేలు చేకూర్చేలా పంచ సూత్రాలను ప్రకటించాం. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు అనే అంశాలతో పంచ సూత్రాల విధానాన్ని చేపట్టాం. ఈ పంచసూత్రాలను ప్రతి రైతుకే కాకుండా రైతు కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించాలి. రైతులతో పాటు పాడి రైతులు, పౌల్ట్రీ, గొర్రెల పెంపకం దారులు, ఆక్వా, ఉద్యాన, సెరీ కల్చర్ రైతులకూ అవగాహన కల్పించాలి. ఈ కార్యక్రమాన్ని రైతు సేవా కేంద్రాల్లోని సిబ్బంది ముందుండి చేపట్టాలి. దీంతో పాటు వర్క్‌షాప్‌లు కూడా నిర్వహించాలి. ప్రతి రైతు సేవా కేంద్రాల్లో యాక్షన్ ప్లాన్ చేయాలి" అని పేర్కొన్నారు.

**ప్రకృతి సేద్యం: అగ్రిటెక్ విధానాలతో కలిగే లాభాలు వివరించాలి**

రైతులకు వ్యవసాయం గిట్టుబాటు అయ్యేలా ఆధునిక పద్ధతుల ద్వారా పంటలకు మరింత విలువ జోడించేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఇంటింటికీ వెళ్లి వివరించాలని అన్నారు. శాస్త్రీయ వ్యవసాయంతోనే రైతుకు గిట్టుబాటు అవుతుందని, ప్రకృతి సేద్యాన్ని మరింతగా ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు. దీని వల్ల భూసార రక్షణతో పాటు ఆరోగ్యం కూడా బాగుంటుందని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పటికే ఆయా ఉత్పత్తులకు సర్టిఫికేషన్‌తో పాటు ట్రేసబిలిటీ చేస్తున్నామని, రైతు బజార్లలోనూ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను మరింత ప్రోత్సహించాలని అన్నారు. కడపలో ప్రకృతి సాగును కూడా పరిశీలించానని, ఆ సాగు రైతులు చాలా సంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రైవేట్ ఎరువుల దుకాణాల కంటే గ్రోమోర్ కేంద్రాల్లోని ఎరువుల ధర తక్కువగా ఉందని అన్నారు. "రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గాలి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తే ఉత్పత్తులకు మేలు కలుగుతుంది. రైతుల ఏ పంటలు సాగు చేశారు, వారికి ఎటువంటి సాయం కావాలనేది నేరుగా తెలుసుకోవాలి. సాగులో పురుగుమందుల వినియోగం వల్ల జరిగే నష్టాలను రైతులకు స్పష్టంగా అర్థమయ్యేలా వివరించాలి. దీంతో పాటు తక్కువ వినియోగం వల్ల కలిగే లాభాలను, సేంద్రీయ సేద్యం ద్వారా పండించిన ఉత్పత్తులకు విదేశాల్లో డిమాండ్ ఏ స్థాయిలో ఉందనేది వివరించాలి. పూర్తి వాటర్ మేనేజ్మెంట్ ద్వారా రిజర్వాయర్లను నింపగలిగాం. అలాగే సమర్థ నీటి నిర్వహణ, భూసార పరీక్షలు, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం ఇస్తున్న మద్దతు వంటి విషయాలను రైతులకు చెప్పాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో మంత్రి అచ్చెన్నాయుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎడిటర్ వ్యూ

# రప్పా.. రప్పా.. మార్మోగిన హైదరాబాద్!

వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి హైదరాబాద్ పర్యటన తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. అక్రమాస్తుల కేసులో కోర్టు వాయిదాకు వచ్చిన జగన్ కు స్వాగతం పలికేందుకు ఆ పార్టీ కార్యకర్తలు ఉత్సాహం చూపారు. వారి అభిమానాన్ని ఎవరూ కాదనకపోయినా, కొందరు అత్యుత్సాహంతో '2029లో రప్పా.. రప్పా' అంటూ పోస్టర్లు ప్రదర్శించడమే అందరినీ విస్మయానికి గురిచేస్తోంది. కోర్టుకు వచ్చిన సమయంలో ఇలాంటి పోస్టర్లు ప్రదర్శించి ఏం సందేశం ఇవ్వాలని అనుకుంటున్నారో ఎవరికీ అర్థం కావడం లేదని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.కొద్ది నెలల క్రితం జగన్ పల్నాడు జిల్లా సత్తెనపల్లె పర్యటనకు వెళ్లిన సమయంలో ఈ రప్పా.. రప్పా కటౌట్లు దర్శనమిచ్చాయి. తాము మళ్లీ అధికారంలోకి వస్తే టీడీపీ కార్యకర్తలను 'రప్పా.. రప్పా' నరికేస్తాం అంటూ పోస్టర్ ప్రదర్శించిన ఓ వైసీపీ కార్యకర్తను పోలీసులు అప్పట్లో అరెస్టు చేశారు. ఇక ఈ తరహా బెదిరింపు రాజకీయాలే వైసీపీ మానటం లేదని టీడీపీ సోషల్ మీడియా తీవ్ర విమర్శలు గుప్పించింది. అయితే ఈ విషయంలో స్పందించిన జగన్ 'రప్పా.. రప్పా' అనేది సినిమా డైలాగ్ కదా? సినిమా డైలాగులు చెప్పినా తప్పే అంటారా? అంటూ అప్పట్లో వెనకేసుకొచ్చారు.ఇక అప్పటి నుంచి జగన్ ఎక్కడికి వెళ్లినా రప్పా.. రప్పా డైలాగులు ఉన్న పోస్టర్లే జగన్మోహనరెడ్డికి స్వాగతం పలుకుతున్నాయి. చివరికి హైదరాబాదులో కోర్టుకు వచ్చిన సందర్భంలోనూ అవే పోస్టర్లను ప్రదర్శించడంపై అంతా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అయితే కార్యకర్తలు అత్యుత్సాహంతో చేస్తున్న ఈ ప్రదర్శన పార్టీకి నష్టం చేస్తుందని కొందరు సీనియర్లు వ్యాఖ్యానిస్తున్నారు. సీనియర్ నేత మాజీ మంత్రి అంబటి రాంబాబు సైతం ఈ రప్పా రప్పా డైలాగులను గతంలో ఒకసారి తప్పుబట్టారు. ఆయన మీడియాతో మాట్లాడుతుండగా, ఓ కార్యకర్త రప్పా రప్పా నినాదాలు చేయడాన్ని ఆయన వారించారు.ఈ పరిస్థితుల్లో రప్పా.. రప్పాయే వైసీపీ ఎన్నికల నినాదంగా కనిపిస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు అధికార కూటమి వైసీపీ 'రప్పా.. రప్పా' నినాదాలుపై తీవ్రంగా స్పందిస్తోంది. అధికారంలోకి వస్తే ప్రజలకు మంచి చేస్తామని చెప్పకుండా.. రప్పా.. రప్పా అంటూ బెదిరింపులేంటి అంటూ ప్రశ్నిస్తోంది. అయితే ఈ విషయంలో వైసీపీ అధినేత జగన్ ఆలోచన ఏంటీ అన్నది అంతుచిక్కడం లేదని అంటున్నారు. పార్టీ కార్యకర్తల్లో జోష్ నింపడానికి ఆయనే ఈ తరహా ప్రచారాన్ని కోరుకుంటున్నారా? అనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు.ం

# విద్యార్థుల చేతిలోనే భవిష్యత్తు, కష్టపడితేనే విజయం మీ సొంతం

క్రమశిక్షణ, పట్టుదల ఉంటే విజయం మన సొంతమవుతుందని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. దేశ భవిష్యత్ విద్యార్థుల చేతిలోనే ఉందన్నారు. పిల్లల పెంపకంలో తల్లి పాత్ర కీలకమైందని, చిన్నతనం నుంచే పిల్లలకు విలువలు నేర్పించాలని అన్నారు. 2వ రోజు కుప్పం నియోజక వర్గం పర్యటనలో భాగంగా పరమ సముద్రం గ్రామంలో నారా భువనేశ్వరి పర్యటించారు.కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, గురుకుల పాఠశాలలను సందర్శించారు. కేజీబీవీ నుంచి గురుకుల పాఠశాలకు విద్యార్థులతో కలిసి ఆటోలో ప్రయాణించారు. అనంతరం సామగుట్టపల్లిలో విలువల బడి కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులతో ముఖాముఖిలో పాల్గొని వారితో కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి భువనేశ్వరి మాట్లాడారు.

**విజయానికి షార్ట్ కట్ లేదు**

"పిల్లల భవిష్యత్ బాగుండాలని తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తారు. వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మీపై ఉంది. ఆటపాటతో పాటు కెరీర్‌పై కూడా విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. కష్టపడకుండా విజయం రాదు. విద్యార్థి దశ నుంచే లక్ష్యంతో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చు. ఎన్టీఆర్, అబ్దుల్ కలామ్, ధీరూభాయ్ అంబానీ, చంద్రబాబు వంటి వారంతా ఎంతో కష్టపడి ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. చంద్రబాబు గారు చిన్నతనంలో 6 కిలోమీటర్లు నడిచి స్కూల్‌కు వెళ్లేవారు. నాకు తల్లిదండ్రులే స్ఫూర్తి. మా నాన్నగారు ఎంతో కష్టపడి పైకి వచ్చారు.చిన్న వయసులో ఇంటింటికీ వెళ్లి పాలు అమ్మేవారు. ఆ తర్వాత స్కూల్ కి వెళ్లి చదువుకునే వారు. ఎంతోమంది తల్లిదండ్రులు స్థోమత లేకపోయినా వారి శక్తికి మించి పిల్లలను చదివిస్తున్నారు. వారు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని విద్యార్థులకు నారా భువనేశ్వరి సూచించారు. అలాగే విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపైనా దృష్టి పెట్టాలని, క్రీడల్లో రాణించే విద్యార్థులకు సహాయం చేయటానికి ఎన్టీఆర్ ట్రస్ట్ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. కస్తూర్బా విద్యాలయానికి 20 కంప్యూటర్లు, నర్సింగ్ విద్యార్థులకు అవసరమైన పరికరాలు అందేలా ఏర్పాట్లు చేస్తామని" నారా భువనేశ్వరి హామీ ఇచ్చారు.

**పిల్లలను విలువలతో పెంచాలి**

"విలువల బడి వ్యవస్థాపకులు లెనిల్ గారిని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలు, సామాజిక బాధ్యత నేర్పించి బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ బడులను ఏర్పాటు చేయడం గొప్ప విషయం. నా చిన్నతనంలో స్కూల్లో మోరల్ సైన్స్ ఒక సబ్జెక్ట్ గా ఉండేది. ఇప్పుడు మళ్లీ పాఠశాలల్లో ఆ సబ్జెక్ట్ తీసుకొచ్చిన మంత్రి నారా లోకేశ్‌కు నా అభినందనలు.రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు క్లోజ్ అనే బోర్డులు పెట్టడం చాలా సంతోషదాయకం. నేటి సమాజంలో విలువలు తగ్గిపోతున్నాయి. టెక్నాలజీని చెడు కోసం ఉపయోగిస్తున్నారు. పిల్లల పెంపకంలో తల్లుల పాత్ర కీలకమైంది. చిన్నతనంలోనే విలువలు, సంస్కారం నేర్పాలి. పిల్లల ఆసక్తి గమనించి అందులో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలి. నారా లోకేశ్ ప్రజాసేవలో బిజీగా ఉండటంతో మా మనుమడు దేవాన్ష్ చదువు, క్రీడల విషయాలు బ్రాహ్మణినే స్వయంగా చూసుకుంటుంది. అప్పట్లో చంద్రబాబు గారు రాజకీయాల్లో బిజీగా ఉండటంతో లోకేశ్ పెంపకం బాధ్యత తానే తీసుకున్నాన"ని నారా భువనేశ్వరి తెలిపారు.

# చేయడానికి పనులు ఉండవు, డబ్బుకు విలువ పోతుంది

ప్రపంచ కుబేరుడు, టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) భవిష్యత్తుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏఐ, హ్యుమనాయిడ్ రోబోల విస్తృతితో భవిష్యత్తులో ఉద్యోగాలు చేయడం అనేది కేవలం ఒక ఐచ్ఛికం (ఆప్షనల్)గా మారుతుందని, డబ్బుకు కూడా పెద్దగా ప్రాధాన్యత ఉండదని జోస్యం చెప్పారు. వాషింగ్టన్‌లో జరిగిన యూఎస్-సౌదీ ఇన్వెస్ట్‌మెంట్ ఫోరమ్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్విడియా సీఈఓ జెన్సెన్ హువాంగ్ కూడా పాల్గొన్నారు.రాబోయే పది, ఇరవై ఏళ్లలో మనుషులు చేయడానికి పనులేమీ ఉండవని మస్క్ అన్నారు. "భవిష్యత్తులో చాలా పనులు ఆప్షనల్‌గా మారతాయి. ఇప్పుడు మనం క్రీడలు లేదా వీడియో గేమ్స్‌ను ఎలా ఆడుతున్నామో, రేపు ఉద్యోగం కూడా అలాగే ఉంటుంది. అవసరం కోసం కాకుండా కేవలం అభిరుచిని బట్టి పనులు చేసే రోజులు రానున్నాయి" అని మస్క్ వివరించారు. ఏఐ, రోబోటిక్స్ పేదరికాన్ని పూర్తిగా నిర్మూలిస్తాయని ఆయన గట్టిగా విశ్వసిస్తున్నట్లు తెలిపారు. పేదరికం ఒక సామాజిక సమస్య కాదని, అదొక ఇంజినీరింగ్ సమస్య అని అభివర్ణించారు.

"ఏఐ, రోబోటిక్స్ ప్రాథమిక వస్తువులు, సేవల ఖర్చులను గణనీయంగా తగ్గిస్తాయి. తద్వారా పేదరికం అంతమవుతుంది. ఏఐ, హ్యుమనాయిడ్ రోబోలు అందరినీ ధనవంతులుగా మారుస్తాయి" అని ఆయన పేర్కొన్నారు. హ్యుమనాయిడ్ రోబోల తయారీలో టెస్లా అగ్రగామిగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇదే వేదికపై ఉన్న ఎన్విడియా సీఈఓ జెన్సెన్ హువాంగ్ మాట్లాడుతూ.. ఏఐ వల్ల ఉద్యోగాల్లో గణనీయమైన మార్పులు వస్తాయని అంగీకరించారు.

# కేంద్రంపై సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ఫైర్

- మొదటి పేజి తరువాయి

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ట్రిబ్యునళ్ల సంస్కరణ చట్టంపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ చట్టంతో ఫిల్మ్ సర్టిఫికేషన్ ట్రిబ్యునల్‌తో పాటు పలు ట్రిబ్యునళ్లు రద్దయ్యాయని మద్రాస్ బార్ అసోసియేషన్ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.ట్రిబ్యునళ్ల సంస్కరణ చట్టం అమలును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో వాదనలు వినిపించింది. ఈ పిటిషన్ విచారణ సందర్భంగా సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో న్యాయస్థానం కొట్టివేసిన చట్టాలకు.. వాటి నిబంధనల్లో స్వల్ప మార్పులు చేసి కొత్త చట్టాలు తీసుకురావడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. ఈ కేసును విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలని ప్రభుత్వం తరఫున వాదనలు వినిపిస్తున్న న్యాయవాది కోరగా.. సీజేఐ ఆగ్రహం వ్యక్తం చేశారు.

కేసు ప్రాధాన్యతను బట్టి అవసరమైతే తామే విస్తృత ధర్మాసనానికి బదిలీ చేస్తామని చెప్పారు.

దీంతో ప్రభుత్వ న్యాయవాది విచారణకు వాయిదా కోరగా సీజేఐ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నేను పదవీ విరమణ పొందే వరకూ ఈ కేసులో తీర్పు రావద్దని కోరుకుంటున్నారా?' అంటూ ప్రభుత్వ న్యాయవాదిని నిలదీశారు. కేంద్ర ప్రభుత్వం కోర్టు తీర్పులను ఉల్లంఘించడం సరికాదని పేర్కొంటూ.. ట్రిబ్యునళ్ల సంస్కరణ 2021 చట్టంలోని కీలక నిబంధనలను కొట్టివేస్తూ సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ తీర్పు వెలువరించారు.

# గతేడాది 31 కోట్ల మంది మహిళలపై లైంగిక దాడులు!

- మొదటి పేజి తరువాయి

ద్వారా జరిగే హింసను తగ్గించడంలో పురోగతి చాలా నెమ్మదిగా ఉందని, గత 20 ఏళ్లలో ఏటా కేవలం 0.2 శాతం మాత్రమే తగ్గిందని డబ్ల్యూహెచ్‌వో తెలిపింది. భాగస్వాములు కాకుండా ఇతరుల వల్ల 15 ఏళ్ల వయసు నుంచి 26.3 కోట్ల మంది మహిళలు లైంగిక హింసకు గురయ్యారని, అయితే సామాజిక అపవాదు, భయం కారణంగా కొందరు వెల్లడించరని, దాని వల్ల ఈ సంఖ్య ఇంకా ఎక్కువే ఉండవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు."మహిళలపై హింస మానవాళి ఎదుర్కొంటున్న పురాతన, విస్తృతమైన అన్యాయాలలో ఒకటి. అయినా దీనిపై చర్యలు చాలా తక్కువగా

ఉన్నాయి. జనాభాలో సగం మంది భయంతో జీవిస్తున్న ఏ సమాజాన్నీ సురక్షితమైనదిగా పిలవలేం" అని డబ్ల్యూహెచ్‌వో డైరెక్టర్-జనరల్ డాక్టర్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వాలు తక్షణమే స్పందించి, నివారణ కార్యక్రమాలకు నిధులు కేటాయించాలని, బాధితులకు అండగా నిలిచే వ్యవస్థలను బలోపేతం చేయాలని నివేదిక పిలుపునిచ్చింది.

# మావోయిస్టుల రహిత రాష్ట్రంగా ఏపీ

- మొదటి పేజి తరువాయి

శాఖ గత రెండు రోజులుగా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో నడుపుతున్న 'ఆపరేషన్ సంభవ్'లో భారీ విజయం సాధించినట్టు రాష్ట్ర డైరెక్టర్ జనరల్ అఫ్ పోలీస్ (డీజీపీ) హరిశ్ కుమార్ గుప్తాపత్రికా ముఖంగా వివరించారు. ఆపరేషన్ నేపథ్యాన్ని గమనిచేందుకు ఆయన హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే నిర్వహించారు. అనంతరంపత్రికా సమావేశంలో మాట్లాడుతూ, ఈ ఆపరేషన్ సమయంలో మావోయిస్టులతో జరిగిన ఎదురుకాల్పుల్లో 13 మంది నక్సలైట్లు హతమైనట్టు వివరించారు. మరణించినవారిలో ప్రముఖ మావోయిస్టు నాయకులు హిడ్మ, టెక్ శంకర్ కూడా ఉన్నారని ఆయన తెలిపారు. ఈ చర్యలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 50 మంది మావోయిస్టులను అరెస్టు చేసినట్టు కూడా ప్రకటించారు.ఈ విజయం అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసులు , రాష్ట్ర ఇంటెలిజెన్స్ విభాగం యొక్క సమన్వయ ప్రయత్నాల ఫలితమని డీజీపీ స్పష్టం చేసారు. ఈ జాయింట్ ఆపరేషన్లో పోలీసులు నక్సలైట్ల నుండి భారీ సంఖ్యలో ఆయుధాలు, బుల్లెట్స్, పేలుడు పదార్థాలు, ప్రచార సామగ్రిని రికవరీ చేయడంలో విజయం సాధించారు. ఈ స్వాధీనం వలన నక్సల్ సంస్థకు తీవ్రమైన నష్టం కలిగినట్టు పోలీసులు భావిస్తున్నారు అని తెలిపారు. గత జూన్ నెలలో జరిగిన ఎన్కౌంటర్ సందర్భంలో కూడా నక్సలైట్లకు భారీ నష్టం జరిగినప్పటికీ, పోలీసులు వారిని లొంగిపోవాలని ఆహ్వానించినా, ఆ మార్గంలో వారు అడుగు పెట్టడానికి నిరాకరించారనిగత సంఘటనను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా తిరిగి మావోయిస్టులను లొంగిపోవాలని కోరారు. తమ హింసా మార్గాన్ని వదిలి, జనజీవన స్రవంతిలో కలసి రావాలని ఆహ్వానించారు, వారి సాధారణ జీవితం గడపడానికి పోలీస్ శాఖ, ప్రభుత్వం సిద్ధంగా ఉందని వారు స్పష్టం చేసారు.రాష్ట్రాన్ని పూర్తిగా నక్సల్ రహితంగా మార్చడమే ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ యొక్క అంతిమ లక్ష్యమని డీజీపీ పునరుద్ఘాటించారు. ఈ లక్ష్యం సాధించడం ద్వారా రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు ఎటువంటి అంతరాయాలు లేకుండా సాఫీగా జరగవచ్చని ఆయన అన్నారు.ఈ ఆపరేషన్ యొక్క విజయానికి కీలకమైన భూమిక పోషించిన అన్ని పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు వారికి విలువైన సమాచారం అందించి సహకరించిన ప్రజలకు డీజీపీ కృతజ్ఞతలు తెలిపారు. ఆపరేషన్ సంభవ్ ఇంకా పూర్తి కాలేదు మరియు అది మరింత తీవ్రంగా కొనసాగుతుంది. నక్సలిజం వైపు చూపుతున్న ప్రతి ఒక్కరినీ అదుపులోకి తీసుకునే లక్ష్యంతో ఈ చర్యలు కొనసాగబడతాయని ఆయన తెలిపారు. ప్రస్తుతం నక్సల్ నాయకులు దేవ్ జి , మల్ల రాజారెడ్డి పోలీస్ అదుపులో లేరని కూడా ధృవపరిచారు.ఈ ఆపరేషన్ విజయం రాష్ట్ర భద్రతా దిశగా ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ యొక్క దృఢ నిబద్ధతకు సామర్థ్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. రాష్ట్రం యొక్క సురక్షిత భవిష్యత్తు సమగ్ర అభివృద్ధి కోసం నక్సలిజం వంటి అంతరాయ శక్తుల మీద దాడులను పోలీస్ శాఖ దీర్ఘకాలిక వ్యూహం భాగంగా కొనసాగించనుంది అని స్పష్టం చేసారు.

# సీబీఐ కోర్టులో జగన్, సునీత.. ఎదురుపడ్డా మాటల్లేవ్, పలకరింపుల్లేవ్!

- మొదటి పేజి తరువాయి

పిటిషన్‌పై వాదనల కోసం సునీత కోర్టుకు వచ్చారు. అదే సమయంలో, తనపై ఉన్న అక్రమాస్తుల కేసు విచారణలో భాగంగా జగన్ కూడా అక్కడికి చేరుకున్నారు. ఈ క్రమంలో కోర్టులో సునీతను చూసినప్పటికీ, జగన్ ఆమెతో మాట్లాడకుండా, పలకరించకుండానే ముందుకు సాగిపోయారు.ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు కీలక వ్యక్తులు, వేర్వేరు కేసుల నిమిత్తం ఒకేసారి కోర్టుకు రావడం, కనీసం పలకరించుకోకపోవడం అక్కడున్న వారిని ఆశ్చర్యపరిచింది. వివేకా హత్య కేసులో తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, బాబాయ్ కుమార్తెను జగన్ పలకరించకపోవడం రాజకీయంగానూ చర్చనీయాంశంగా మారింది.

# బిహార్ ఎన్నికల్లో ఓటమి.. ప్రశాంత్ కిశోర్ మౌనవ్రతం

బిహార్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రశాంత్ కిశోర్ కు చెందిన జన్ సురాజ్ పార్టీ ఒక్క సీటు కూడా దక్కించుకోలేక పోయింది. ఎన్నికల ఫలితాలకు బాధ్యత వహిస్తూ ప్రశాంత్ కిశోర్ ఒకరోజు మౌనవ్రతం చేపట్టారు. ప్రధాని మోదీ, ఎన్డీయే నాయకుల సమక్షంలో నీతీశ్ కుమార్ సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో ప్రశాంత్ కిశోర్ ఈ వ్రతం చేపట్టడం గమనార్హం. ఇటీవల ప్రశాంత్ కిశోర్ విలేకరులతో మాట్లాడుతూ.. పార్టీ పరాజయానికి 100 శాతం బాధ్యత తనదేనన్నారు. తప్పిదాలను సరిదిద్దుకుని తిరిగి మరింత బలంగా వస్తామని, వెనక్కి వెళ్లే ప్రసక్తే లేదన్నారు. ఈ క్రమంలోనే ఒకరోజు మౌనవ్రతం చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఆ ప్రకటన ప్రకారం.. తాజాగా భితిహర్వా గాంధీ ఆశ్రమంలో ఈ మౌనవ్రతాన్ని చేపట్టారు. ఇది ఈరోజు మొత్తం కొనసాగుతుందని పార్టీ తెలిపింది. ఇక, ఇటీవల ఎన్నికల ఫలితాలపై మాట్లాడుతూ.. అధికార కూటమిపై ప్రశాంత్ తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికలకు ముందు ప్రతి నియోజకవర్గంలో 60వేల మంది లబ్ధిదారులకు నీతీశ్ ప్రభుత్వం రూ.10వేలు చొప్పున ఇవ్వకుంటే ఆ పార్టీ 25 స్థానాలకే పరిమితమయ్యేదన్నారు. ఓట్లు పొందకపోవడం నేరం కాదని, అయితే.. అవినీతి, విభజన రాజకీయాలు మాత్రం తాను చేయలేదని అధికార పక్షాన్ని ఉద్దేశిస్తూ విమర్శించారు.ఇక, బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 243 సీట్లకు గాను.. 202 సీట్లు దక్కించుకొని ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. నేడు రాష్ట్రంలో ఎన్డీయే కూటమి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. పట్నాలోని గాంధీ మైదానంలో నీతీశ్‌తో పాటు 27 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్, జేపీ నడ్డా తదితరులు హాజరయ్యారు.

# ముఖ్యమంత్రిగా 10వ సారి ప్రమాణస్వీకారం చేసిన నితీశ్ కుమార్...

జనతాదళ్ (యునైటెడ్) అధినేత నితీశ్ కుమార్ బీహార్ ముఖ్యమంత్రిగా పదోసారి ప్రమాణస్వీకారం చేసి రికార్డు సృష్టించారు. పాట్నాలోని గాంధీ మైదానంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహా పలువురు జాతీయ నేతలు హాజరయ్యారు. నితీశ్ కుమార్‌తో పాటు 27 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. బీజేపీ నేతలు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా ఉప ముఖ్యమంత్రులుగా బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు గాను, నితీశ్ కుమార్ నేతృత్వంలోని కూటమి ఏకంగా 202 సీట్లను కైవసం చేసుకుంది. ఇందులో బీజేపీ 89 స్థానాల్లో గెలుపొందగా, జేడీయూ 85 స్థానాల్లో విజయం సాధించింది. ఈ నేపథ్యంలో ఏర్పాటైన కొత్త మంత్రివర్గంలో బీజేపీ నుంచి 14 మందికి, జేడీయూ నుంచి 9 మందికి చోటు దక్కింది.నితీశ్ కుమార్ దాదాపు 19 ఏళ్లుగా బీహార్ ముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతున్నారు. 2000 సంవత్సరంలో తొలిసారి సీఎంగా ఏడు రోజులు మాత్రమే పనిచేసిన ఆయన, ఇప్పుడు పదోసారి ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా నితీశ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. "రాజకీయాల్లో ఎంతో అనుభవం, రాష్ట్రానికి మంచి పాలన అందించిన అద్భుతమైన రికార్డు నితీశ్‌కు ఉంది" అని ఆయన కొనియాడారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ పై ఆరోపణలు సరికావు

**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 20:** గురుకుల పాఠశాలలో విద్యార్థిని వేగంగా మెట్లు దిగుతూ కాలుజారి పడిపోతే దానికి ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ వేధింపుల వల్ల బిల్డింగ్ పై నుంచి దూకి గాయపడినట్లు సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారని ఆ ఆరోపణలు సరికావని జగ్గంపేట గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ జి.లలిత కుమారి అన్నారు. ఈ మేరకు గురువారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేశారు. జగ్గంపేట గురుకుల పాఠశాలలో ఈనెల 14వ తేదీన సాయంత్రం 6:30 గంటలకు పదవ తరగతి విద్యార్థిని, జూనియర్ బైపీసీ విద్యార్థిని ఇద్దరూ వాదులాడుకోగా పదవ తరగతి విద్యార్థిని వేగంగా మెట్లు దిగుతుండగా కాలుజారి పడిపోయింది. ఆ విద్యార్థినికి గాయాలు కావడంతో వెంటనే ఆమెను జగ్గంపేట సిహెచ్సి అక్కడి నుంచి కాకినాడ జిజిహెచ్ కు చికిత్స నిమిత్తం తరలించామన్నారు. దీనిపై ఆ విద్యార్థిని తల్లిదండ్రులకు సమాచారం అందించామన్నారు. ఈ విషయం పై పోలీసులు కంప్లైంట్ ఇవ్వలేదన్నారు. ఈ సంఘటనకు సంబంధించి ప్రత్యక్ష సాక్షి ఉన్నారని ఇదే వాస్తవమని దీనిపై అసత్య ప్రచారం చేయరాదని ప్రిన్సిపల్ కోరారు.

## శాఖల వారీగా గ్రేడింగ్‌లో ర్యాంకు

# పెంచుకోవడం పై దృష్టి సారించాలి

### గ్రామీణ పారిశుద్ధ్యం, ఆరోగ్య సేవలు, వ్యవసాయ మార్కెట్ల శాఖల పై కలెక్టర్ సమీక్ష




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 20**:రాష్ట్ర స్థాయిలో ప్రతి శాఖ పనితీరును పర్యవేక్షించడం జరుగుతోందని, శాఖల వారీగా గ్రేడింగ్‌లో ర్యాంకు పెంచుకోవడం పై దృష్టి సారించాలని కలెక్టర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు.కలెక్టరేట్ లో గురువారం ప్రభుత్వ శాఖల పనితీరు, సేవల నాణ్యత, లక్ష్యాల సాధన, ప్రజా సౌకర్యాల అభివృద్ధి వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి గ్రామీణ నీటి సరఫరా, వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ, పంచాయతీరాజ్, ట్రైబల్ వెల్ఫేర్ శాఖల ప్రాధాన్యత అంశాలను పరిశీలిస్తూ, అన్ని శాఖలు మెరుగైన గ్రేడ్ సాధించే విధంగా కృషి చేయాలని ఆదేశించారు.

ప్రజలతో నేరుగా సంబంధం ఉన్న అన్ని సేవల్లో పారదర్శకత, వేగం, నాణ్యత పెరగాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు.

గ్రామీణ నీటి సరఫరా శాఖ ఆధ్వర్యంలో ప్రతి కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌ను రూ.3 లక్షల యూనిట్ ఖర్చు తో నిర్మిస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు.స్వచ్ఛ భారత్ మిషన్ నిధుల ద్వారా ప్రభుత్వ కార్యాలయాలు, పబ్లిక్ స్థలాల్లో ప్రజల సౌకర్యార్థం ఈ కాంప్లెక్స్‌లు మంజూరు అవుతాయని స్పష్టం చేశారు.

వైద్య ఆరోగ్య శాఖ, ఐ సి డి ఎస్ , మెడికల్ ఆఫీసర్లు కలిసి ప్రతి మంగళవారం సమీక్షా సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

మెడికల్ ఆఫీసర్లు అంగన్వాడీ కేంద్రాలను పర్యటించి, పిల్లలందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి శ్యాం, మ్యామ్ లోపాలు గల పిల్లలను గుర్తించి నివేదికలు సమర్పించాలన్నారు. జిల్లాలో డెలివరీలు అధికంగా జరిగే ప్రైవేట్ హాస్పిటల్స్ మాతృ మరణాలు జరిగే ఆసుపత్రుల వివరాలు తప్పనిసరిగా సమర్పించాలని అధికారులకు సూచించారు. జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీకి రూ.34.31 కోట్ల వార్షిక లక్ష్యం ఉండగా, అక్టోబర్ నాటికి కేవలం రూ.13.13 కోట్లు మాత్రమే వసూలైనట్టు కలెక్టర్ పేర్కొన్నారు. వసూళ్లను వేగవంతం చేయాలని, మార్కెట్ కమిటీ గోపాలపురం మార్కెట్లో ఈ నామ్ పథకం అమలు చేయాలని ఏడిను ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, డి ఆర్వో టి. సీతారామమూర్తి, ఆర్డీవో ఆర్. కృష్ణనాయక్, కె ఆర్ ఆర్ సి ఎస్డిసి ఎస్ . భాస్కర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు, సిపివో ఎల్. అప్పలకొండ, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి వి. శాంతామణి, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి కె.ఎన్. జ్యోతి, ఐ సి డి ఎస్ పిడి టి . శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు


**ఎంపీడీవో రాజు.**



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 20:**గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఎంపీడీవో ఏ.రాజు అన్నారు. మండలంలోని గుమ్మిలేరు, జొన్నాడలలో గురువారం ఆయన పచ్చదనం, పరిశుభ్రత కోసం చెత్త సంపద కేంద్రం, గ్రామ చెరువులు, రోడ్ల పరిసరాలు క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే స్థానిక సిబ్బంది నుంచి పారిశుధ్య నిర్వహణపై వివరాలు సేకరించి గ్రామ శివారులలో క్షేత్రస్థాయిలో గడ్డి మందు పిచికారి విధానాన్ని పరిశీలించారు. మరి ముఖ్యంగా చెత్త సంపద కేంద్రాల ద్వారా పంచాయతీకి ఆదాయం వనరుగా మార్చుకోవాలని ఆయన సూచించారు. అలాగే జీవవైవిధ్యానికి ఆలంబనగా నిలిచే వివిధ రకాలకు చెందిన మొక్కలను గ్రామ పరిధిలో నాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. అదేవిధంగా పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా డ్రైనేజీలను అనునిత్యం శుభ్రపరిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డస్ట్ బిన్లలో తడి, పొడి చెత్త వేరువేరుగా గ్రామస్థులు తప్పకుండా సేకరించి పారిశుద్ధ్య సిబ్బందికి అందజేయాలన్నారు.ఆ విధంగా చేయడం వలన పారిశుధ్య సిబ్బందికి ఎస్ డబ్ల్యు సి షెడ్ల నిర్వహణకు సహకారం అందించిన వారవుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శిలు సిహెచ్.సుభాష్, కె.రాకేష్ కుమార్, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి సంగిత వియ్యంకుడు మృతి

**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 20:**ఆలమూరు మండలం పినపళ్లకు చెందిన మాజీ మంత్రి సంగిత వెంకటరెడ్డి వియ్యంకుడు దొడ్డా పుల్లయ్య(90) గురువారం వృద్ధాప్యంతో మృతి చెందారు.సంధిపూడి గ్రామానికి చెందిన పుల్లయ్య ఏకైక కుమారుడు, టిడిపి నాయకుడు సుబ్బారావుకు సంగిత రెండవ కుమార్తె సావిత్రితో వివాహం జరిగింది.రైతుగా పుల్లయ్య ఈ ప్రాంతంలో మంచి గుర్తింపు ఉంది.సంధిపూడి,పినపళ్ల పక్కపక్క గ్రామాలు కావడంతో పుల్లయ్య తరుచుగా సంగిత వెంకటరెడ్డిని కలుస్తూ పుల్లయ్య సన్నిహితంగా ఉండేవారు. ఈయనకు కుమారుడు సుబ్బారావుతో పాటు నలుగురు కుమార్తెలు ఉన్నారు.పుల్లయ్య మృతికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రీనివాసరావు తదితర నాయకులు సంతాపం




వ్యక్తం చేశారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

**రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జి రెడ్డి**

**గంగవరం, పెన్ పవర్, నవంబర్ 20:**రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల లో గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎస్ బుజ్జి రెడ్డి హామీ ఇచ్చారు. ఇటీవల నూతనంగా రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ గా బొజ్జి రెడ్డి బాధ్యతలు స్వీకరించిన అనంతరం మండలానికి చెందిన బిజెపి నాయకులు గురువారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాలకు చెందిన రహదారుల దుస్థితిని ఆయన దృష్టికి తీసుకుని వెళ్లారు అలాగే వివిధ సమస్యలపై అభివృద్ధి కార్యక్రమాలు అమలుపై ఆయనకు బిజెపి నాయకులు వివరించారు. సానుకూలంగా స్పందించిన ఆయన గ్రామాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన కలిసిన వారిలో బిజెపి మండల కమిటీ అధ్యక్షురాలు పుట్టపల్లి చిన్న నీలాలమ్మ, జిల్లా ఎస్పీ మోర్చా కార్యదర్శి కుంజుం వెంకటేశ్వర్లు దొర ,బీజేవైఎం మండల అధ్యక్షుడు రమేష్ దొర తదితరులున్నారు.





## ఈనెల 23 న అనపర్తి లో మెగా జాబ్ మేళా ను

# యువత సద్వినియోగం చేసుకోవాలి

**– జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 20 :**జిల్లాలోని నిరుద్యోగ యువత కు ఉద్యోగ కల్పన లో భాగంగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో 'వికాస 'సహకారం తో మెగా ఉద్యోగ మేళా నిర్వహించనున్నారు. కలెక్టరేట్ లో ఈనెల 23న అనపర్తి మండలం లో నిర్వహించనున్న జాబ్ మేళా కు సంబంధించిన గోడ పత్రికను కలెక్టర్ కీర్తి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి మాట్లాడుతూ, అనపర్తి లో ఆదివారం "వికాస"అధ్వర్యంలో సుమారు 33 ఎం ఎన్ సీ కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్న మన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా కు చెందిన నిరుద్యోగ యువతీ యువకులందరూ సద్వినియోగ పరుచుకోవాలని విజ్ఞప్తి చేశారు. టెక్నికల్ నాన్ టెక్నికల్, ఐటి, ఫార్మా, హెల్త్ కేర్, బ్యాంకింగ్ వంటి వివిధ రకాల విభాగాల్లో సుమారుగా 33 కంపెనీ లలో 1,200 ఉద్యోగాలు ఇచ్చేందుకు ముందుకు రావడం జరిగిందన్నారు. యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే దిశలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందని,. మెరుగైన ఉపాధి అవకాశాలను పొందాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలియ చేశారు. జిల్లా వ్యాప్తంగా జాబ్ మేళాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. నియోజక వర్గ స్థాయిలో ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులందరూ ఆదివారం " ఎస్ ఆర్ జెడ్పీ హైస్కూల్ అనపర్తి నందు ఉదయం 9 గంటలకు సర్టిఫికేట్ జెరాక్స్ లతో హాజరు కావాలని వికాస ప్రాజెక్ట్ డైరెక్టర్ కే లచ్చారావు కోరారు.

# వైసిపి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ



**గంగవరం ,పెన్ పవర్ ,నవంబర్ 20:**రాష్ట్రంలో వైద్య కళాశాలలను ప్రైవేటు పరం చేసేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న కుట్ర కు వ్యతిరేకంగా వైసీపీ ప్రభుత్వం చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం గురువారం మండలంలోని సూరంపాలెం కొత్తడ పంచాయతీల్లో చేపట్టారు. ఈ కార్యక్రమంలో గంగవరం మండలం ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి , జడ్పీటీసీ గొల్లపల్లి బేబి రత్నం , వైస్ ఎంపీపీ 2,కుంజం గంగాదేవి, ఎంపీటీసీలు కుంజం పద్మావతి గారు,సర్పంచులు శివ ,శారపు కామరాజు , బండారు రామలక్ష్మి ,మరిడమ్మ, పార్వతి , వైస్సార్సీపీ మండల పార్టీ అధ్యక్షులు యోజ్జు వెంకటేశ్వరరావు , నాయకులు సూరంపూడి




ఏడుకొండలు , చక్రి ,జడేరు శివ, బైరా బాబీ , పీర్ల శ్రీను, నిడమర్తి రమేష్ , చవలం సింగారమ్మ, చవలం సంకురుదోర, చవలం వెంకటేశ్వర్లు, పండా శివ, కారం వెంకన్నదోర, తొర్లపాటి చిన్న అబ్బులు,కార్యకర్తలు, పాల్గొన్నారు

# ఘనంగా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు





**పెద్దాపురం, పెన్ పవర్, నవంబర్ 20 :** పుస్తక పఠనంతో జ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) అన్నారు. పెద్దాపురం పట్టణ పరిధిలోని స్థానిక ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం ఘనంగా ముగిశాయి. సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షుడు, మహారాణి కళాశాల విశ్రాంత అధ్యాపకుడు డాక్టర్ జోశ్యుల కృష్ణబాబు అధ్యక్షతన జరిగిన ముగింపు సభకు డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, విద్యార్థులందరూ గ్రంథాలయాన్ని వినియోగించుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. గ్రంథాలయాలు మానవజీవితాన్ని ఎలా తీర్చిదిద్దుతాయో, పుస్తకపఠనం ఎంత అవసరమో, పుస్తకపఠనమే తమ జీవితాల్ని ఇలా ఉన్నత శిఖరాలకు చేర్చిందని తెలిపారు. ఈ వారోత్సవాలలో భాగంగా కళాశాల, పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు నిర్వహించిన వకృత్వం, వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ పోటీల్లో విజేతలకు ముఖ్య అతిథులు చేతులమీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గోమాడ వీరబాబు, మామిడి ఈశ్వరరావు, చెరుకూరి రవికృష్ణ, కోయన ధర్మారావు, రంధి సత్యన్నారాయణ, యాళ్ళ వీరబాబు, పొలమరశెట్టి సత్తిబాబు, లక్ష్మణ్ దివాకర్, మార్ని చిన్న, ఒబిలిశెట్టి గణేష్, అనివిళ్ళ శాస్త్రి, డాక్టర్ తాళాబత్తుల సాయి, తూతిక రాజు, కొరిపూరి రాజు, రాళ్ళపల్లి వెంకటేశ్వరరావు, డి.వి.ఎస్. రామకృష్ణ, గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు, సిబ్బంది సింగం బుల్లియ్య, విద్యార్థినీ, విద్యార్థులు, పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.

## యువకుడి పై ఫోక్సో కేసు నమోదు

**సీతానగరం, పెన్ పవర్, నవంబర్ 20:**బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన యువకుడిపై సీతానగరం పోలీసులు బుధవారం రాత్రి కేసు నమోదు చేశారు.మండలంలోని సీతానగరం గ్రామానికి చెందిన 14 సంవత్సరాల బాలికను అదే ప్రాంతానికి చెందిన యువకుడు పుట్ట వెంకట తేజ అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడు అతడి ఆగడాలు భరించలేక ఆ బాలికఈ విషయం తల్లిదండ్రులకు తెలిపింది. తల్లిదండ్రులు యువకుడిని తన ప్రవర్తన మార్చుకొమ్మని పలుమార్లు హెచ్చరించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. దీంతో బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సీతానగరం ఎస్సై డి. రామ్ కూమార్ యువకుడి పై పోక్స్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## నవంబర్ 23న చెకుముకి సంబరాల జిల్లాస్థాయి పరీక్షలు

**ముసురుమిల్లి ప్రభుత్వ గిరిజన సంక్షేమ పాఠశాలలో ఏర్పాట్లు పూర్తి**







**రంపచోడవరం, పెన్ పవర్, నవంబర్ 20:**రంపచోడవరం మండలంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాల, ముసురుమిల్లిలో ఈ నెల 23న జిల్లాస్థాయి చెకుముకి సంబరాలు పరీక్షలను నిర్వహిస్తున్నట్లు జన విజ్ఞాన వేదిక అల్లూరి జిల్లా అధ్యక్ష%–%ప్రధాన కార్యదర్శులు బొజ్జియ్య, కన్నారావు తెలిపారు.మండల స్థాయిలో విజేతలైన 11 ప్రభుత్వ పాఠశాలలు, 3 ప్రైవేట్ పాఠశాలలు సహా మొత్తం 42 మంది విద్యార్థులు ఈ జిల్లాస్థాయి పరీక్షలకు హాజరుకావాలని వారు సూచించారు. పరీక్షలకు హాజరయ్యే ప్రతి విద్యార్థికి ప్రశంసాపత్రం, ప్రతి పాఠశాలకు ఒక జ్ఞాపిక అందజేయనున్నట్లు చెప్పారు.జిల్లాస్థాయిలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుండి అత్యధిక మార్కులు సాధించిన ఒక్కో జట్టును రాష్ట్రస్థాయి చెకుముకి సంబరాలు పరీక్షలకు ఎంపిక చేస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు.

## పెదపాడు గ్రంథాలయంలో మహిళా సాధికారత పై చర్చా కార్యక్రమం



**ఏలూరు నవంబర్ 20 పెన్ పవర్:** పెదపాడు గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా బుధవారం పెదపాడు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో సందర్భంగా"మహిళా సాధికారత పై చర్చ" నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంనకు జూనియర్ కాలేజీ లెక్చరర్లు కె.సుమతి సివిక్స్,కె.ఉదయలక్ష్మి ఒకేషనల్,కాలేజీ లైబ్రేరియన్ జి. పుల్లయ్య నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు విద్యార్థినిలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్క మహిళా విద్యార్థినిలు క్రమశిక్షణ కలిగిన పౌరులుగా మెలగాలని,చెడు అలవాట్లకు పోకుండా, మంచి ఉన్నత స్థితికి చేరుకోవాలని, మహిళలు ప్రతి విషయంలోనూ విజయం సాధించాలని, ఉద్యోగంలో, రాజకీయాలలో, కుటుంబ బాధ్యతలలో మహిళలు సాధికారత సాధించాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేసినారు. అనంతరం జూనియర్ కాలేజీ విద్యార్థిని విద్యార్థులకు "తుఫానులు – వాటి వలన కలుగు నష్టాలు – తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు గురించి"వ్యాసరచన" మరియు "వక్తృత్వం" పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ పోటీలను డి. విజయలక్ష్మి హిస్టరీ లెక్చరర్,బి.భాను కుమారి ఇంగ్లీష్ లెక్చరర్ నిర్వహించినారు. ఈ కార్యక్రమాన్ని గ్రంథాలయాధికారి దుగ్గిపోగు జాన్ బాబు పర్యవేక్షణలో నిర్వహించడం జరిగినవి.వచ్చిన అతిథులకు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియపరిచినారు. పాల్గొనిన విద్యార్థిని విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ చేశారు.

## కొత్త వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 20:** ఇతర ప్రాంతాల నుంచి వచ్చే కొత్త వ్యక్తుల పట్ల స్థానిక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జగ్గంపేట సిఐ వై ఆర్ కే శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం జగ్గంపేట పరిధిలోని రంగవల్లి నగర్, టవర్ ఏరియా, వాటర్ ట్యాంక్ పరిసరాలను ట్రైనీ ఎస్ఐ రాజు, ఏఎస్ఐ సన్యాసిరావు పోలీస్ సిబ్బంది పరిశీలించారు. డ్రోన్ కెమెరాతో పెట్రోలింగ్ పహార నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. కొత్త వ్యక్తులు వస్తే అనుమానంగా ఉంటే తక్షణం పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. 100 లేదా 9440796529 నెంబర్లకు ఫోన్ చేసి తెలపాలన్నారు.

## కస్టోడియన్ అధికారులు సమన్వయంతో పనిచేయాలి: డీఆర్వో వెంకటరావు



**కాకినాడ, పెన్ పవర్, నవంబర్ 20:**జిల్లాలో ఖరీఫ్ ధాన్యం సేకరణ ప్రక్రియ ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనసాగేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకటరావు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.గురువారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో రైస్ మిల్లుల్లో విధులు నిర్వహించే కస్టోడియన్ అధికారులతో డీఆర్వో వెంకటరావు నిర్వహించిన సమావేశంలో పలు ముఖ్య సూచనలు చేశారు.రైస్ మిల్లుల వద్ద కస్టోడియన్ అధికారుల బాధ్యతలు, రైతు సేవ కేంద్రాల నుంచి వచ్చే ధాన్యానికి ఎక్నాలెడ్జ్మెంట్ జారీ విధానంపై అవగాహన కల్పించారు.జిల్లాలో 269 రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, వీటిని 117 రైస్ మిల్లులకు అనుసంధానం చేసినట్లు డీఆర్వో తెలిపారు. ఇప్పటివరకు 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని పేర్కొన్నారు. ధాన్యం సేకరణ నుంచి రవాణా వరకు ప్రతి దశలో అధికారులు ప్రత్యేక చొరవ చూపి, రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని ఆయన ఆదేశించారు. రైస్ మిల్లుల్లో ధాన్యం వాహనాలు రద్దీ లేకుండా ఉండేందుకు రెండు షిఫ్ట్‌లలో కస్టోడియన్ అధికారులను నియమించినట్లు వెల్లడించారు. వాహనాలను నిర్ణీత సమయంలో లోడింగ్, అన్‌లోడింగ్ పూర్తి చేసేలా పర్యవేక్షించాలని సూచించారు. సమావేశంలో పౌరసరఫరాల డీఎం ఎం దేవులా నాయక్, జిల్లా పౌరసరఫరాల అధికారి సత్యనారాయణ రాజు, డీఎస్డీటీలు, కస్టోడియన్ అధికారులు పాల్గొన్నారు.

## పోతునూరు సొసైటీలో వెలుగు చూసిన అక్రమాలు

- రూ. లక్షలు హౌసింగ్ రుణాల కుంభకోణం
- మాజీ సొసైటీ అధ్యక్షుడు బుజ్జి పై కేసు నమోదు

**ఏలూరు నవంబర్ 20 పెన్ పవర్ :** దెందులూరు మండలం పోతునూరు భోగేశ్వర స్వామి సొసైటీలో పిల్ల నిర్మాణాలకు సంబంధించి రుణాలు మంజూరులో అక్రమాలు బయటపడ్డాయి. ప్రధాన నిందితుడిగా వైసీపీ నాయకుడు పోతునూరు బుజ్జి పై డివిజనల్ కోఆపరేటివ్ అధికారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దెందులూరు పోలీస్ స్టేషన్ లో క్రైన్ నెంబర్ 268/2025 గా కేసు నమోదు అయింది. కేసులో ప్రధాన నిందితుడు అయిన ధూళిపాళ్ల నాగేంద్ర వరప్రసాద్ అలియాస్ బుజ్జిని అదుపులోకి తీసుకుని దెందులూరు పోలీస్ స్టేషన్ కు తరలించారు.



## కొవ్వలి డిస్పెన్సరీని ఆకస్మిక తనిఖీ చేసిన యానిమల్ హస్బండ్రీ జాయింట్ డైరెక్టర్



**ఏలూరు నవంబర్ 20 పెన్ పవర్ :** దెందులూరు మండలం కొవ్వలి వెటర్నరీ డిస్పెన్సరీని యానిమల్ హస్బండ్రీ జాయింట్ డైరెక్టర్ ప్రసాద్ రావు గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులకు ఈ సీజన్ లో పశువులకు సీజనల్ వ్యాధులు రాకుండా మెడికల్ క్యాంపులు నిర్వహించాలని ఆసుపత్రి వైద్యులు డాక్టర్. హరికృష్ణకు సూచించారు.

## కోనలోవ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అడ్డతీగల ఎంపీడీవో కుమార్..






**అడ్డతీగల, పెన్ పవర్, నవంబర్ 20:**అడ్డతీగల మండలం, కొనలోవ గ్రామ సచివాలయాన్నిగురువారంఉదయం అడ్డతీగల ఎంపీడీవో కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎంపీడీవో సందర్శన సమయంలో ఏఎన్ఎం మరియు అగ్రికల్చర్ అసిస్టెంట్ హాజరు కాలేదు అని ఎంపీడీవో తెలిపారు.గ్రామ సచివాలయంలో నిర్వహించవలసిన 11 రిజిస్టర్లలో అటెండెన్స్ రిజిస్టర్, మూమెంట్ రిజిస్టర్ మరియు సర్వీస్ చార్జెస్ రిజిస్టర్ 3 మాత్రమే నిర్వహించుచున్నారు అని ఎంపీడీవో కుమార్ తెలిపారు . పోస్టర్స్ కి సంబంధించి ఆధార్ పోస్టర్ డిస్ప్లే చేయటంలేదు అనిఎంపీడీవో తెలిపారు . ప్రతి సచివాలయం సిబ్బంది ఉదయం బయోమెట్రిక్ అటెండెన్స్ వేసి, మూమెంట్ రిజిస్టర్ లో రాసి ఫీల్డ్ విజిట్ చేయలని, ఫీల్డ్ విజిట్ తదనంతరం కార్యాలయానికి వచ్చిఅవుటైం అటెండెన్స్ వెయ్యాలని, ప్రజల నుండి సచివాలయం సిబ్బంది పై ఏ రకమైనపిర్యాదులు రాకుండా చూసుకోవలసినదిగా సిబ్బందికి సూచనలు ఇచ్చారు,చెత్త నుండి సంపద తయారీ కేంద్రం షెడ్ ను పరిశీలించారు. అలాగే గ్రామం లో గల పారిశుధ్యం ఎలా ఉంది అని సచివాలయ సిబ్బంది తో ట్రాన్సిట్ వాక్ నిర్వహించారు. తదనంతరం అంగన్వాడీ కేంద్రం సందర్శించి, పిల్లలకు పెడుతున్న భోజనం మెనూ పరిశీలించి సంతృప్తి చెందారు.ఏఎన్ఎం సబ్–సెంటర్ సందర్శించి, ప్రజలకు వైద్యం సకాలం లో అందుబాటులో ఉండాలని సబ్ సెంటర్ సిబ్బందిని ఆదేశించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సందర్శించి, విద్యార్థులకు వండి పెడుతున్న భోజనాలు మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా అని పిల్లలను అడిగి తెలుసుకున్నారు.

## ఆలయంలో హుండీ దొంగ - 60 వేలుతో పరార్ ప్రయత్నం

- ముద్దాయి అరెస్టు -14 రోజుల రిమాండ్



**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్20:**వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో బుధవారం జరిగిన హుండీ లెక్కింపు సమయంలో 60 వేల రూపాయలు దొంగతనం చేసి పారిపోవడానికి ప్రయత్నించిన వ్యక్తిని సిబ్బంది రంగేహస్తంగా పట్టుకున్నారు. రామచంద్రాపురం మండలం వేగేయమ్మపేటకు చెందిన వాసంసేట్టి శ్రీనివాసరావు (49) ఆ సమయంలో లెక్కింపు దగ్గర చొరబడి నగదు అపహరించాడు. సంఘటనను గమనించిన ఆలయ ఈ వో నల్లం సూర్య చక్రదర్ రావు సిబ్బందితో కలిసి అతన్ని అదుపులోకి తీసుకుని ఆత్రేయపురం పోలీసులకు అప్పగించారు. జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, ఆదేశాల మేరకు, కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీమోహన్ పర్యవేక్షణలో రూరల్ సీఐ విద్యాసాగర్, ఎస్ఎస్ రాము దర్యాప్తు చేసి ముద్దాయిని అరెస్ట్ చేశారు.ముద్దాయిని కొత్తపేట న్యాయస్థానానికి హాజరుపర్చగా, గౌరవ మేజిస్ట్రేట్ జస్వంత్ యాదవ్ 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించారు. అనంతరం అతన్ని రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తరలించారు.
పవిత్రమైన ఆలయ ప్రాంగణంలో ఇటువంటి చర్యలకు పాల్పడిన వారెవరినీ విడిచిపెట్టమని, కఠిన చర్యలు తప్పవని రూరల్ సీఐ విద్యాసాగర్ హెచ్చరించారు.

# ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 20:** జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ డి.చెన్నారావు ఆద్వర్యంలో గురువారం గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా కళాశాల ప్రిన్సిపల్ చెన్నారావు మాట్లాడుతూ గ్రంధాలయం అనేది ఒక విజ్ఞాన గని అని, పుస్తక పఠనం మానసిక ఉత్సాహాన్ని కలిగిస్తుందని, ఎంతోమంది పుస్తకాద్యాయనం ద్వారా ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని విధ్యార్థిని విధ్యార్థులు పుస్తక పఠనం పట్ల ఆసక్తి పెంచుకోవాలని తెలిపారు. ఈ వారోత్సవాలలో భాగంగా విధ్యార్ధులకు అవగాహన ర్యాలీ, వ్యాసరచన, వక్తృత్వ మరియు క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జగ్గంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వి.శ్రీనివాస రావు విచ్చేశారు. పోటీలలో గెలుపొందిన విధ్యార్ధులకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ సి.హెచ్ బాలరాజు, గ్రంథాలయ విభాగం కన్వీనర్ డాక్టర్ డి.సత్యలత, ఐ. క్యూ.ఏ. సి కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.వి.వి. సత్యా నారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 20**: స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్, వాసవి క్లబ్ వనిత, వాసవి క్లబ్ బీటెక్ యూత్ సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించారు. జగ్గంపేట వాసవి క్లబ్ అధ్యక్షులు మానేపల్లి రామానుజ అధ్యక్షతన క్లబ్బు సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అంతర్జాతీయ అధ్యక్షులు ఇరుకుళ్ళ రామకృష్ణ గుడ్ విల్ విజిట్ 2025 కార్యక్రమంలో భాగంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మరో ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ గవర్నర్ మానేపల్లి బంగార్రాజు, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్, జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు కొత్త కొండబాబు హాజరయ్యారు. గుడ్ విల్ విజిట్ కార్యక్రమంలో భాగంగా పలు సేవా కార్యక్రమాల లో భాగంగా వికాస తరంగిణి కాకినాడ వారికి తొమ్మిది లక్షల విలువగల కారు వితరణ చేసిన మాజేటి సత్యనారాయణ వారి భార్య రామాదేవి జ్ఞాపకార్థం కారు అందించారు. బీపీ, షుగర్ వ్యాధి గుర్తింపు వైద్య శిబిరం నిర్వహించారు. ఎంబిబిఎస్ చదువుతున్న పేద విద్యార్థినికి 15000 ఆర్థిక సాయం అందించారు. ఇంద్రపాలెం లో గల శ్రీ గోపాల గో సంరక్షణ సంఘం కు 50,000 వితరణ, వాసవి మనో నేస్తం మనో దివ్యాంగం సహాయం కింద మానసిక దివ్యాంగులకు దుప్పట్లు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఇసి ఆఫీసర్ నాళం ఆండాళ్, క్యాబినెట్ సెక్రెటరీ మామిడిపాక సతీష్, క్యాబినెట్ ట్రెజరర్ కంచర్ల వెంకట సత్యనారాయణ, ఐపిసి బొండా వీర సత్యనారాయణమూర్తి, ఐపిసి గ్రంధి నాగబాబు, మతంశెట్టి నారాయణ, మతంశెట్టి లావణ్య, ఉద్దగిరి కామేష్, మానేపల్లి యామిని, బోండా అయ్యప్ప, నిట్టల శ్రీనివాస్,నిట్టల నాగలక్ష్మి, మతంశెట్టి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# గృహ అవసరాల గ్యాస్ పక్కదారి

- 9 సిలిండర్ లు స్వాధీనం
- హెటల్ యజమానిపై కేసు నమోదు



**ఏలూరు నవంబర్ 20 పెన్ పవర్ :** గృహ అవసరాలకు పంపిణీ చేసిన సబ్సిడి గ్యాస్ సిలిండర్లు వాణిజ్య అవసరాలకు సిలిండర్లు వాడుచున్నట్లుగా వచ్చిన ఫిర్యాదు మేరకు ఏలూరు శాంతినగర్ మెయిన్ రోడ్

లోని అమృత హెటల్ ను తనికీ చేయగా 9 గృహ అవసరాల గ్యాస్ (సబ్సిడి గ్యాస్) సిలిండర్లు గుర్తించి హెటల్ మేనేజర్ మేనేజర్ బంకపల్లి దుర్గా ప్రసాద్ ను ప్రశ్నించగా, అతను వ్యాపార నిమిత్తం వాణిజ్య గ్యాస్ సిలిండర్లు బదులుగా గృహ అవసరాల గ్యాస్ సబ్సిడి గ్యాస్ సిలిండర్లు వాడుచున్నట్లగా తనిఖీలలో గుర్తించారు. ఈ తనికీలో రు.24,415/-లు విలువ కలిగిన 9 గృహ అవసరాల గ్యాస్ (సబ్సిడి గ్యాస్) సిలిండర్లు సీజ్ చేసి బంకపల్లి దుర్గా ప్రసాద్ పై నిత్యవసరవస్తువుల చట్టం 1955 ప్రకారం కేసు నమోదు చేశారు. ఈ తనికీలో విజిలెన్సు ఎస్ ఐ నాగరాజు,రెవిన్యూ, పౌర సరఫరాల శాఖల అధికారులు పాల్గొనారు.

# భవనం ఉన్నా పశు వైద్య సేవలకు దూరం



**ఏలూరు నవంబర్ 20 పెన్ పవర్:** దెందులూరు మండలం జోగన్నపాలెం గ్రామంలో కు గోపాలమిత్ర భవనం ఉంది ఆ భవనంలో 18 నెలలుగా పశు వైద్య సేవలు నిర్వహించడం లేదు. వెటర్నరీ అసిస్టెంట్ గ్రామాన్ని స్థానిక రైతు సేవ కేంద్రంలో నిర్వహిస్తున్నారు గోపాలమిత్ర భవనాన్ని కొంతమంది ప్రైవేటు వ్యక్తులు వాడుతున్నారు. గోపాలమిత్ర భవనాన్ని ఖాళీ చేయించి పశు వైద్య సేవలకు ఉపయోగించాలని కొంతమంది ప్రజలు కోరుతున్నారు.

# స్విమ్మింగ్ పూల్ పునర్నిర్మాణానికి 50 వేల రూపాయల విరాళం

**తాడేపల్లిగూడెం, నవంబర్ 20:** కొన్ని సంవత్సరాలుగా నిలిచిపోయిన తాడేపల్లిగూడెం స్విమ్మింగ్ పూల్ పునర్నిర్మాణ పనులు కూటమి ప్రభుత్వం ఏర్పాటు అనంతరం తిరిగి ఊపందుకున్నాయి. ఈ పునర్నిర్మాణ కార్యక్రమం కోసం తాడేపల్లిగూడెం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ గారి ప్రత్యేక చొరవ కొనసాగుతుంది.

ఈ సందర్భంగా దాతలు శ్రీ భూపతిరాజు శివాజీరాజు, శ్రీ సాయి సీతారామరాజు (శ్రీ వెంకట నరసింహ డెవలపర్స్ ు లోటస్ ఎంక్లేవ్ వెంచర్) తరపున రూ.50,000/- (యాభై వేల రూపాయలు) విరాళాన్ని అందించారు. ఈ విరాళాన్ని గౌరవ ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ గారి చేతుల మీదుగా స్విమ్మింగ్ పూల్ పునర్నిర్మాణ నిర్వాహకులు కాంట్రాక్టర్ శివ మరియు కూచిపూడి అనిల్ కుమార్ లకు అందజేశారు.

విరాళం అందజేసిన సందర్భంగా %ూఅ%. పేరుచర్ల మురళీకృష్ణంరాజు గారికి నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

స్విమ్మింగ్ పూల్ పునర్నిర్మాణం పూర్తవడంతో స్థానిక యువతకు క్రీడా అవకాశాలు మరింత విస్తరించనున్నాయని అధికారులు పేర్కొన్నారు.



# ఎంపీ పురందేశ్వరిపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేదిలేదు

- దేశంలోను, రాష్ట్రంలోను కనుమరుగైన కాంగ్రెస్
- గల్లీస్థాయి కాంగ్రెస్ నాయకుల నిరాధార విమర్శలు హాస్యాస్పదం
- ఎం పీ అంటే రాజమండ్రికి పరిమితం కాదు గదా
- మీడియా సమావేశంలో జిల్లా బీజేపీ అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 20:** దేశంలోను, రాష్ట్రంలోను కనుమరుగై ఉనికి కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరిపై అసత్య ఆరోపణలు, విమర్శలు చేస్తే సహించేది లేదని జిల్లా బీజేపీ అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర ఖండించారు. ఎంపీ అంటే ఒక్క రాజమండ్రి కే పరిమితం కాదని దేశానికి, రాష్ట్రానికి సంబంధించిన బాధ్యతలు ఉంటాయని అన్నారు.స్థానిక ప్రెస్ క్లబ్ లో గురువారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎంపీ పురందేశ్వరి కామన్వెల్త్, ఐక్యరాజ్య సమితి సమావేశాల్లో పాల్గొని దేశ ,రాజమండ్రి ప్రతిష్టను ప్రపంచ దేశాలకు చాటారని,ఆపరేషన్ సిందూర్ లో దేశీయ విధానాన్ని యూరప్ దేశాలకు సమర్ధవంతంగా తెలియచేయగలిగారని అన్నారు. ఓటు చోర్ ప్రచారంతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పరువు పోగొట్టుకున్నారని పిక్కి నాగేంద్ర గుర్తు చేశారు. గల్లీస్థాయి కాంగ్రెస్ నాయకులు కూడా ఎంపీ పురందేశ్వరిపై విమర్శలు చేయడం హాస్యాస్పదం ఉందన్నారు. ఎంపీగా ఎన్నికైన తర్వాత దగ్గుబాటి పురందేశ్వరి జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, మంత్రి కందుల దుర్గేష్ లతో కలిసి సమన్వ యంతో పనిచేస్తూ నిధులు తెస్తున్నారని ఆయన వివరించారు. రూ.270 కోట్లతో రాజమండ్రి రైల్వే స్టేషన్ లో 4,5,6 ప్లాట్ ఫారాల అభివృద్ధికి చర్యలు చేప ట్టారన్నారు. గోదావరి పుష్కరాలు విజయవంతంగా నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారని పిక్కి నాగేంద్ర చెప్పారు. జాతీయ రహదారుల అభివృద్ధికి, కొవ్వూరు-నల్లజర్ల,దేవరపల్లి -ఖమ్మం గ్రీన్ హై వేస్ కు కృషి చేశారని,రాజమండ్రి నుంచి ఢిల్లీ ముంబై తిరుపతికి విమాన సర్వీసులు నడపడానికి సహకారం ఉందని ఆయన చెప్పారు. రాజమండ్రి మెడికల్ కాలేజీ,ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి సహకారం అందిస్తున్నారని ఆయన వివరించారు. జిల్లాకు వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు తీసుకురావడానికి కృషి చేస్తున్నా రన్నారు. మాజీ ఎంపీ మార్గాని భరత్ కారు డ్రైవరు ఎమ్మెల్సీ సోము వీర్రాజుపై దుర్భాషలాడడం తగదని అతనిపై చర్యలు తీసుకోవాలని పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశామని పిక్కి నాగేంద్ర చెప్పారు. ఈవీఎం గోదాములను ఎంపీ పురందేశ్వరి మేనేజ్ చేస్తున్నారని ఆరోపించడం అవగాహన రాహిత్యమని అన్నారు. బీజేపీ నాయకులపై తప్పుడు ప్రచారం,అసత్య ఆరోపణలు చేస్తే సహించేదిలేదని ఆయన హెచ్చరించారు. ఈ విలేకరుల షమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్ముల దత్తు, యెనుముల రంగబాబు,వీరా వీరాంజనేయులు,జిల్లా ప్రధాన కార్యదర్శి శివరామ కృష్ణరాజు,ఎస్ సూర్య కిరణ్,ఏనాపు యేసు,కందికొండ రమేష్,తగరం సురేష్,బండిప్రసాద్,రవిశంకర్,రత్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు ప్రజల్లో చైతన్యం పెంపొందించే కేంద్రాలు ు గోదావరి కవి ర్యాలి శ్రీనివాసు.



**కె గంగవరం పెన్ పవర్ నవంబర్ 20:** సామాజిక చైతన్యానికి, ప్రజల్లో విజ్ఞాన విస్తరణకు గ్రంథాలయాలు ప్రధాన భూమిక వహిస్తున్నాయని గోదావరి కవి డా.ర్యాలి శ్రీనివాసు అన్నారు. పామర్రు శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన 58వ వారోత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాకవి కందుకూరి వీరేశలింగం పంతులు అర్ధరూపాయి రుసుము చెల్లించి గ్రంథాలయం నుండి పుస్తకాలు అద్దెకు తీసుకుని చదివి యుగకర్తగా నిలిచారని స్మరించారు. ప్రభుత్వం కొంతవరకే గ్రంథాలయాల పరిరక్షణ చూసుకుంటుందని, స్థానిక విద్యావంతులు వాటి అభివృద్ధికి ముందుకు రావాలని టిడిపి నాయకుడు మరివాడ సూరిబాబు పిలుపునిచ్చారు. పామర్రు హైస్కూల్ హెచ్.ఎం ఈశ్వరుడు మాట్లాడుతూ, గ్రామాల్లో ఒక్క గ్రంథాలయం ఉంటే అనేక మంది విద్యావంతులు, అధికారులు తయారవుతారని, వాటి ఆవశ్యకత అపారమని తెలిపారు. సోషల్ టీచర్ చౌదరి, వీఆర్ఓ మాగాపు వీర భద్ర రావు, హెచ్.ఎం ఓ.వి. రమణ, అవసరాల వెంకటరావు, లైబ్రేరియన్ ఎన్. గంగాధరరావు తదితరులు ప్రసంగించారు. వారోత్సవాల సందర్భంగా వ్యాసరచన, క్విజ్, చిత్రలేఖనం పోటీల్లో విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు.

# పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులైన 89 వేలమంది కి నష్ట పరిహారం చెల్లించాలి

- నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పోరాటం
- డిసెంబర్ మొదటివారంలో వై.ఎస్.షర్మిల పోలవరం ప్రాజెక్టు సందర్శన
- పీసీసీ ఉపాధ్యక్షుడు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణ, నిర్వాసితుల అధ్యయన కమిటీ చైర్మన్ మార్టిన్ లూథర్



**రాజమహేంద్రవరం పెన్ పవర్, నవంబర్ 20** పోలవరం ప్రాజెక్టు ముంపువల్ల నష్టపోతున్న 89 వేలమంది నిర్వాసితులకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని పోలవరం ప్రాజెక్టు నిర్మాణ, నిర్వాసితుల అధ్యయన కమిటీ చైర్మన్, పీసీసీ ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్ డిమాండ్ చేశారు.స్థానిక ప్రెస్ క్లబ్ లో గురువారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలా నియమించిన తమ కమిటీ పోలవరం నిర్వాసితుల సమస్యలను తెలుసుకుంటోందని, ఈనెల 18 న గత ఆరునెలలకు సంబంధించిన కమిటీ పోలవరం నిర్మాణ ప్రగతిపై, నిర్వాసితుల సమస్యలను సమీక్ష చేశామని ఆయన చెప్పారు. స్వర్గీయ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా తయారుచేసిన డిపిఆర్ ప్రకారం పోలవరం ఎత్తు 45.72 మీటర్లని, తద్వారా ఏడు మండలాల్లో 270 పైగా గ్రామాలకు చెందిన దళిత, గిరిజన ప్రజలు 89 వేలమంది నిర్వాసితులవుతున్నారని పేర్కొన్నారు. వీరందరికీ పునరవాసం కింద రూ.55 వేల కోట్లు నష్టపరిహారం ఇవ్వాల్సి ఉందన్నారు. భారీ ఎత్తున నిధులు ఇవ్వలేక కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ సీఎంలపై పలు రకాలుగా ఒత్తుళ్ళు పెంచి ప్రాజెక్టు ఎత్తు 41.15 మీటర్లకు తగ్గించిదన్నారు. ఆమేరకు 38 వేలమంది నిర్వాసితులకు రూ.30 వేల కోట్లు మాత్రమే పరిహారం చెల్లించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం అన్యాయమని ఆయన మండిపడ్డారు. దాంతో రూ.25 వేల కోట్లు ఎగవేయడానికి కేంద్రం చూస్తోందని, తద్వారా సుమారు 50 వేలమంది నిర్వాసితులు నష్టపోతారని ఆయన విచారం వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించడంలో గానీ, నిర్వాసితులకు ఆర్ ఆర్ ప్యాకేజీ అమలు చేయించుకోవడంలో గాని, నిధులను మంజూరు చేయించు కోవడంలో కానీ గత ఐదు ఏళ్ళు ప్రస్తుతం అధికార ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎంపీలు పార్లమెంట్లో ప్రశ్నించకపోవడం దారుణమన్నారు. నిర్వాసితులకు ఆర్ ఆర్ ప్యాకేజీ అందేవరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని మార్టిన్ లూథర్ స్పష్టం చేశారు. పోలవరం ఎత్తు 41.15 మీటర్లకు తగ్గించడంవల్ల బహులార్థ సాధక ప్రాజెక్టు కాదని, ఎత్తిపోతల అవుతుందని ఆయన విమర్శించారు. ఇంతవరకు నిర్వాసితులకు కేవలం 25.75 శాతం మాత్రమే ఆర్.ఆర్.ప్యాకేజీలో పరిహారం అందిందని, ఇంకా 75 శాతం మందికి చెల్లించాల్సిఉందని ఆయన చెప్పారు. పోలవరం ప్రాజెక్టు పరిశీలనకు, నిర్వాసితుల సమస్యలను తెలుసుకునేందుకు డిసెంబరు మొదటివారంలో పీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల వస్తున్నారని మార్టిన్ లూథర్ తెలిపారు. అధ్యయన కమిటీ సభ్యుడు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు టి.కె.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ, పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గిస్తే కుడి ,ఎడమ కాలవల్లోకి సహజంగా నీరు వెళ్ళదని ప్రాజెక్టు నిర్మాణం వృధాయే నని అన్నారు. ఈ ప్రాజెక్టు గోదావరి పుష్కరాల సమయానికి పూర్తవు తుందని, ఇప్పటికే 80 శాతం పనులు పూర్తి చేశారని చెప్పారు. ప్రాజెక్టు ఎత్తు తగ్గించి రూ.25 వేల కోట్లు పరిహారాన్ని ఎగవేయాలని కేంద్రం కుట్ర చేస్తోందని ఆయన ముంపు ప్రాంతం లోని 89 వేలమంది నిర్వాసితులకు ఆర్.ఆర్.ప్యాకేజీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్,నాయకులు బెజవాడ రంగారావు,దేవత సుధాకర్, కొవ్వూరి శ్రీనివాసరావు,కిషోర్ జైన్,నల్లా వీర్రాజు,బత్తిన చంద్రరావు,సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ను కలిసిన యువజన విభాగం సంయుక్త కార్యదర్శి చాపల రాజా

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 20:** వైసీపీ అధినేత జగన్ ను రాష్ట్ర యువజన విభాగం సంయుక్త కార్యదర్శి గా నియమితులైన చాపల రాజా తాడేపల్లిలో వైసీపీ అధినేత జగన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. జగన్ కలిసిన వారిలో రాజతో పాటు జిల్లా యువజన విభాగం కార్యదర్శి అప్పా. పరిమళ కుమార్( నాని ) కూడా ఉన్నారు. రానున్న రోజుల్లో జిల్లాలో పార్టీని బలోపేతం చేయాల్సిందిగా వారికి జగన్ సూచించారు



# శ్రీ సత్యసాయిబాబా శతజయంతి సందర్భంగా బాబా ఆశయానికి తూట్లు

* సక్రమంగా అమలుకాని శ్రీ సత్యసాయి త్రాగునీటి పథకం

**గోకవరం, పెన్ పవర్, నవంబరు 20 :** పుట్టపర్తి శ్రీ సత్యసాయిబాబా శతజయంతిని పురస్కరించుకుని ప్రధాని సహా ముఖ్యమంత్రి, ఇతర ప్రజాప్రతినిధులు,పలువురు ప్రముఖులు, నాయకులు బాబా సేవలను, మహిమలను గుర్తుచేసుకున్నారు.అయితే మండల ప్రజలు,శ్రీసత్యసాయి త్రాగునీటి సరఫరా పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులు మాత్రం బాబా ఆశయానికి తూట్లు పొడుస్తున్న పాలకులను గుర్తుచేసుకున్నారు.రక్షిత మంచినీరు లేక మలేరియా వంటి రోగాల బారినపడుతున్న ఈప్రాంత ప్రజలకు సురక్షితమైన త్రాగునీటిని అందించేందుకు బాబా ఆశీస్సులతో శ్రీ సత్యసాయి త్రాగునీటి సరఫరా పథకం ద్వారా శుద్ధమైన గోదావరి జలాలను ఈ ప్రాంతప్రజలకు సరఫరా అవుతున్నది. ప్రభుత్వాలు చేపట్టలేనటువంటి ఈ పథకం ప్రజల ఆరోగ్యానికి రక్షణగా నిలిచిందనడంలో ఎటువంటి అనుమానం లేదు.సత్యసాయి త్రాగునీరు వచ్చిన తరువాత ఏజెన్సీ ప్రాంతంలో మలేరియా చాలావరకు తగ్గుముఖం పట్టిందని ఆప్రాంత ప్రజలు చెబుతుంటారు.అయితే ఇటువంటి అత్యుత్తమ పథకాన్ని అమలుచేయడంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శించడం ద్వారా పథకానికి తూట్లు పొడుస్తుందని ఈ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు.మండలంలోని గ్రామాల్లో ఆయా గ్రామపంచాయితీల ద్వారా పూర్తిస్థాయిలో త్రాగునీరు సరఫరా కాకపోవడంతో అధికశాతం ప్రజలు సత్యసాయి త్రాగునీటికి అలవాటుపడ్డారు.అయితే సత్యసాయి త్రాగునీరు వారం రోజులు సరఫరా అయితే మరో పదిరోజులు నిలిచిపోతుంది.దీంతో ప్రజలు ఇతర ప్రత్యామ్నాయాలపై ఆధారపడుతున్నారు.ఇలా తరచు త్రాగేనీరు మారిపోతుండటంతో జలుబు, దగ్గు వంటి రోగాలబారిన పడుతున్నామని ప్రజలు చెబుతున్నారు. గత పందొమ్మిది నెలలుగా జీతాలు లేక కుటుంబాలు గడవక తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నామని ప్రజాప్రతినిధులు, మంత్రులు అధికారులు ఇచ్చే ఆర్భాటపు హామీలు ఏమాత్రం అమలు కావడంలేదని ఈ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కనీసం నీటిని శుద్ధి చేసేందుకు ఉపయోగించే "ఆలం"లేక గత నెలరోజులుగా నీటిసరఫరా నిలిచిపోయిందని, కనీసం ఆలం ను కూడా సరఫరా చేయలేనంత నిర్లక్ష్యంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఉద్యోగులు చెబుతున్నారు.శ్రీ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాల్లో పాలకులు బాబాను పొగిడేందుకు పెట్టిన దృష్టి బాబా ఆశయాలను అమలుచేసే దిశగా దృష్టి సారిస్తే బాగుంటుందని ప్రజలు పాలకులను వేడుకుంటున్నారు.




## ఘనంగా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



**కూనవరం,పెన్ పవర్,నవంబర్ 20.** మండల కేంద్రంలోని గ్రంథాలయం నందు 58వ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు లైబ్రేరియన్ మాదేటి గోవిందరాజు ఆధ్వర్యంలో ఘనంగా ముగిశాయి.మాజీ జెడ్పిటిసి ఎడవల్లి కన్యకా పరమేశ్వరి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి, విద్యార్థిని విద్యార్థి దశ నుండే గ్రంథ పఠనం అలవర్చుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రంథ పఠనం బాల్యం నుండే అలవర్చుకోవడం వలన వారి నడవడిక సన్మార్గం వైపు పయనిస్తుందని, వారి జీవన మార్గానికి దిశా నిర్దేశం చూపుతుందని ఉద్భోదించారు. అనంతరం విద్యార్థినీ,విద్యార్థులకు వ్యాసరచన,చిత్రలేఖనము,వక్తృత్వము, క్విజ్ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందించారు. విద్యార్థుల వేషధారణలో ఉత్తమ వేషధారణ లో గెలుపొందిన వారికి ప్రథమ,ద్వితీయ,తృతీయ కాన్సులెన్స్ బహుమతులను అందించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ చైర్మన్ ఎన్ వెంకటస్వామి,గ్రంథాలయ ప్రెసిడెంట్ హెచ్ రవి,కే అరుణ,బి రమాదేవి, వీరయ్య,దివ్య భవాని,ఎస్ నారాయణ, చెరుకూరి సుబ్బారావు,విఆర్ పురం సబ్ స్టాపర్ నాగరాజు,సూది పాక శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## వెదిరేశ్వరం శానిటేషన్, అంగన్వాడీలను పరిశీలనచేసిన ఎంపీడీఓ





**కొత్తపేట, పెన్ పవర్, నవంబరు20:**ప్రభుత్వాల ఆదేశాల మేరకు క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ కాన్సెప్ట్‌ను పురోగతిపరచే క్రమంలో రావులపాలెం మండలంలో శానిటేషన్ చర్యలు వేగవంతం అవుతున్నాయి.గురువారం మండలం పరిధిలోని వెదిరేశ్వరం గ్రామ పంచాయతీ ప్రాంతంలో ఎంపీడీఓ సిహెచ్.సుబ్రహ్మణ్యం శానిటేషన్ పనులు,పారిశుద్ధ్య చర్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు.గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలోని షెడ్ వద్ద రోడ్డు ప్రక్కన పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించే విధంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి డి.రాజుకు ఎంపీడీఓ ఆదేశాలు జారీ చేశారు.ప్రజలకు ఇబ్బందులు కలిగించకుండా,గ్రామం మొత్తం శుభ్రతతో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తదనంతరం గ్రామంలోని 140, 057 నెంబర్ అంగన్వాడీ కేంద్రాలను ఆయన సందర్శించారు. కేంద్రాల్లో బాలింతలు,శిశువులకు అందించే సేవలు, పోషకాహార పంపిణీ,హాజరురికార్డులు,పరిశుభ్రత వంటి అంశాలను వివరంగా పరిశీలించారు.కౌసలం సర్వే పనితీరును కూడా ఆయన పరిశీలిస్తూ,సిబ్బంది మరింత శ్రద్ధతో పని చేయాలని పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ,"గ్రామాల అభివృద్ధి శానిటేషన్ తోనే ప్రారంభమవుతుంది. పరిశుభ్రతపై గ్రామ పంచాయతీలు, సిబ్బంది ఎప్పటికప్పుడు దృష్టి పెట్టాలి. చెత్త నిల్వలు లేకుండా,రోడ్లు%–%వీధులు శుభ్రంగా ఉంచడం ద్వారా ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలి"అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామ పంచాయతీ ఉద్యోగులు, అంగన్వాడీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## గత ఎన్నికల హామీలను గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వం పెద్దలు

రూరల్ వై.సి.పి దళిత నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం



**రాజమహేంద్రవరం , పెన్ పవర్, నవంబర్ 20:** తూర్పుగోదావరి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సాలి వేణు నేతృత్వంలో జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ అధ్యక్షతన గురువారం రూరల్ వైసిపి దళిత నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అతిథిలుగా జిల్లా ఎస్ సి సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్, జిల్లా ప్రజా పరిషత్ ఛైర్మెన్ విప్పర్తి వేణు,కొవ్వూరు మాజీ శాసనసభ్యులు, నియోజవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి తలారి వెంకట్రావు సారధ్యంలో స్థానిక రాజమండ్రి రూరల్ వై.సి.పి జిల్లా కార్యాలయంలో బాబు షూరిటీ – మోసం గ్యారంటీ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటికరణ,కోటి సంతకాల సేకరణ, విద్య, వైద్యాన్ని పేదలకు దూరం చేయాలని కూటమి ప్రభుత్వం చేస్తున్న నిరంకుశ విధానాలను తీవ్రంగా నిరసిస్తూ ఎస్సీ సెల్ విభాగం కోటి సంతకాల సేకరణలో రౌండ్ టేబుల్ సమావేశం లో భాగస్వాములయ్యారు. సంక్షేమం పక్కన పెట్టి వేల కోట్ల రూపాయలు అప్పులు చేసి వాటిని ఎంత ఖర్చు చేసారన్నది జవాబు లేకుండా వ్యవరిస్తూ రని పేర్కొన్నారు. 18 నెలలు కావస్తున్న ఒక్కకొత్త పింఛను మంజూరు చేయలేదని, ఎస్సీ ,బీసీలకు పింఛన్, ప్రతి ఆడబిడ్డకు నెలకు 1500 రూపాయలు, నిరుద్యోగ భృతి చేసిన వాగ్దానాలన్నీ గాల్లో వదిలేశారని విమర్శించారు. ఎస్ సి ల పట్ల చులకన భావంతో ప్రభుత్వం వ్యవహారిస్తున్న తీరును ఖండించారు. ఈ కార్యక్రమంలో ఏడు నియోజకవర్గాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## గొల్లపాలెంలో ఉచిత మెగా వైద్య శిబిరానికి రోగుల భారీ స్పందన



**కాజులూరు, పెన్ పవర్, నవంబర్ 20:**కాజులూరు మండలంలోని గొల్లపాలెం సాక్షీరెడ్డి షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలో గురువారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి స్థానిక ప్రజలు భారీగా హాజరయ్యారు.కృప ఫస్ట్ ఎయిడ్ సెంటర్ వైద్యులు పి.జాషువ (శ్రీను) ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో కాకినాడ సిటీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ సీహెచ్. ప్రకాశ్, డాక్టర్ మహేష్, డాక్టర్ సీహెచ్. బ్యూలా తదితరులు పాల్గొని వివిధ వ్యాధులపై రోగులకు పరీక్షలు నిర్వహించారు.ఉచితంగా ఈసీజీ, రక్తపరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులు కూడా పంపిణీ చేశారు.

## అన్నదాత సుఖీభవ రెండో విడత నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొన్న వాసంశెట్టి సత్యం.

* రైతన్నల శ్రేయస్సే కూటమి ప్రభుత్వ ధ్యేయం.





**కె గంగవరం పెన్ పవర్ నవంబర్ 19:** అన్నదాత మోములో చిరునవ్వే దేశానికి నిజమైన సంపదని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం రెండవ విడత నిధులు విడుదల కార్యక్రమం బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజవర్గం కె గంగవరంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, వ్యవసాయ శాఖ ఏడి నాగ కుమార్ అన్నదాతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజవర్గానికి రెండో విడతగా 24,092 మంది రైతులకు గాను రూ. 16.51 కోట్లు చెక్కును విడుదల చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ రాష్ట్రంలో రైతన్నల శ్రేయస్సు కోరుతూ కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేసిందన్నారు. పొలం దున్నే చేతులు దేశం నిలబెట్టే శక్తిగా అభివర్ణించారు.రైతే మన భవిష్యత్తుకు బాసటగా నిలిచారనడం అతిశయోక్తి కాదన్నారు.గత ప్రభుత్వ హయాంలో రైతులు అన్ని విధాలుగా నష్టపోయారని విమర్శించారు.ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ రెండవ విడత ద్వారా రామచంద్రపురం మండలంలో 7770 మంది, కే గంగవరం మండలంలో 7458 మంది, కాజులూరు మండలంలో 8864 మంది మొత్తంగా 24,092 మంది రైతులు లబ్ధి పొందారన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చి కూటమి ప్రభుత్వం రైతుల పక్షాన నిలిచిందన్నారు.ఇచ్చిన మాట ప్రకారం నిధులు విడుదల చేయడం పట్ల పలువురు రైతులు హర్షాతి రేఖలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడి నాగ కుమార్, తహసిల్దార్ శ్రీరామ్, ఏఈ లు సద్గురు మూర్తి, మణిదీప్, అశోక్, అగ్రికల్చర్ అధికారి ఎం అరుణ, ఏ ఈ ఓ లు సిహెచ్ నాగరాజు,అజయ్, హేమంత్, స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు బలుసు శివప్రసాద్, డిసీలు నిడదవోలు సుబ్రహ్మణ్యం, కృష్ణ తేజ, కూటమి పార్టీ నాయకులు కర్రి చిట్టిబాబు, కంచుమర్తి బాబురావు, శంకర్ నారాయణ, అల్లూరి దొరబాబు , పెద్ద ఎత్తున రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయికి ఎంపికైన స్కేటింగ్, కరాటే విజేతలను అభినందించిన కలెక్టర్ షణ్మోహన్



**కాకినాడ, పెన్ పవర్, నవంబర్ 20:**కాకినాడ సురేష్ నగర్‌లోని జాయ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌కు చెందిన ముగ్గురు ప్రతిభావంతులైన విద్యార్థులు జాతీయ స్థాయిలో చోటు దక్కించుకోవడంతో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ గురువారం వారికి శుభాకాంక్షలు తెలిపారు.3వ తరగతి చదువుతున్న కంకటాల నిహారిక అతి తక్కువ సమయంలో స్కేటింగ్ నేర్చుకొని జాతీయ స్థాయికి ఎంపిక కాగా, 4వ తరగతి విద్యార్థి కారే మోక్ష ఆదిత్య, 8వ తరగతి చదువుతున్న కారే రేవంత్ జాతీయ స్థాయి కరాటే పోటీల్లో అత్యు త్తమ ప్రతిభ కనబరిచారు. వీరిలో రేవంత్ కటాస్‌లో ప్రథమ బహుమతి, కుముటే విభాగంలో ద్వితీయ బహుమతి సాధించాడు.ఈ ముగ్గురు విద్యార్థులు కలెక్టరేట్‌లో కలెక్టర్ షణ్మోహన్‌ను కలిసి తమ విజయాలను తెలియజేశారు. విద్యార్థులు గెలుచుకున్న ట్రోఫీలను కలెక్టర్‌కు చూపగా, ఆయన వారిని అభినందించి ప్రోత్సహించారు.పట్టుదల, క్రమశిక్షణతో మరింత ఉన్నత స్థాయికి ఎదిగేలా కృషి చేయాలని చిన్నారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జాయ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రతినిధులు గుత్తుల సుశీల, కొవ్వాడ నాగేశ్వరరావు, పేరెంట్స్ అసోసియేషన్ సభ్యుడు సాపే సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.ఐ

## ఉద్యోగుల పీజీఆర్ఎస్ కార్యక్రమం : అర్జీలు స్వీకరణ సాయంత్రం 4 నుంచి 5 వరకు

**కాకినాడ, పెన్ పవర్, నవంబర్ 20:**ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలు మేరకు ఈ నెల మూడవ శుక్రవారం,21వ తేదీన ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.కలెక్టర్ జారీ చేసిన ప్రకటన ప్రకారం,శుక్రవారం సాయంత్రం 04 గంటల నుంచి 05 గంటల వరకు కాకినాడ కలెక్టరేట్‌లోని వివేకానంద హాలులో ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై అర్జీలు స్వీకరించబడతాయి.ఈ సంద ర్భంగా సంబంధిత విభాగాధికారులు తప్పనిసరిగా 3.45 నిమిషాలకు పీజీఆర్ఎస్ హాల్లో హాజరుకావాలని కలెక్టర్ సూచించారు.ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలు, వినతులు సమర్పించాలని కలెక్టర్ షణ్మోహన్ కోరారు.

# పెదపాడులో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు





**ఏలూరు నవంబర్ 20 పెన్ పవర్ :** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పెదపాడు శాఖ గ్రంథాలయం ముగింపు వేడుకలు గురువారం నిర్వహించారు. ఉదయం 11 గంటలకు పెదపాడు శాఖా గ్రంథాలయం నందు ముందుగా విద్యార్థిని, విద్యార్థులచే "డిజిటల్ గ్రంథాలయాల వినియోగంపై ఓరియంటేషన్" స్వీయ పఠనం" కార్యక్రమం నిర్వహించబడినది. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు సభ బహుమతుల ప్రధాన ఉత్సవమునకు ముఖ్య అతిథులుగా పెదపాడు జడ్ . పి. హెచ్ స్కూల్ హెచ్.మ్ పి. వెంకటేశ్వరరావు, జూనియర్ కాలేజీ ఎకనామిక్స్ లెక్చరర్ బి.ప్రమీల,పెదపాడు మండల మానవతా కన్వీనర్ కె.ఎస్. రామకృష్ణ,మానవతా అధ్యక్షులు వి.ప్రసాద్ ఎం.పీ.పీ స్కూల్ హెచ్.మ్ పి. అంజనాదేవి, శ్రీకృష్ణ గురుకులం పాఠశాల హెచ్.మ్ ఆర్ బెంజిమెన్, సెంట్ అగస్టిన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ పి.ఈ.టి బి.మోహన్ కుమార్,వివిధ స్కూల్స్ ఉపాధ్యాయులు, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొనినారు. ఈ కార్యక్రమమునకు అధ్యక్షులుగా జూనియర్ కాలేజీ లైబ్రేరియన్ పి. పుల్లయ్య నాయుడు, ఆహ్వానితులు వ్యాఖ్యాతగా జడ్.పి.హెచ్ స్కూల్ సోషల్ మాస్టారు బి. నాగరాజు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనిన అతిథులు మాట్లాడుతూ విద్యార్థులందరూ గ్రంథాలయమునకు వచ్చి మీ పాఠ్యపుస్తకములతో పాటు గ్రంథాలయంలోని వివిధ పుస్తకములు చదువుట వలన విజ్ఞానంపెంపొందించు కోవాలని, క్రమం తప్పకుండా గ్రంథాలయమునకు వచ్చుట అలవాటు చేసుకోవాల్సిందిగా కోరినారు. గ్రంథాలయం లో ఉన్న పుస్తకాలు చదువుకొని మేమంతా ఉద్యోగాలు సంపాదించుకున్నమని గ్రంధాలయాల వలన ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని తెలియజేసినారు. అనంతరం ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు 58వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా 4 వ తరగతి నుండి ఇంటర్ వరకు నిర్వహించినటువంటి పోటీలు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వం ,క్విజ్ పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులు ఈ కార్యక్రమమునకు హాజరు అయినా అతిథులచే బహుమతి ప్రధానం చేయబడినవి. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, పాఠకులు , సిబ్బంది పాల్గొనినారు. పాల్గొనిన వారికి స్వీట్ ప్యాకెట్స్ పంచి పెట్టడం జరిగింది. గ్రంథాలయాధికారి దుగ్గిపోగు జాన్ బాబు వందన సమర్పణ చేశారు.

# కాకినాడలో బీపీఎస్‌పై అవగాహన - 2026 మార్చి 12 నాటికి పూర్తి లక్ష్యం




**కాకినాడ, పెన్ పవర్, నవంబర్ 20:** కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని అనధికార నిర్మాణాలను బిల్డింగ్ పర్మిషన్ స్కీమ్ (బీపీఎస్) కిందకి తీసుకువచ్చి 2026 మార్చి 12 నాటికి శాతం 100 కవరేజ్ సాధించాలని ఇంచార్జ్ కమిషనర్ కేటి సుధాకర్ అధికారులకు సూచించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో డిసిపి కృష్ణారావు అధ్యక్షతన గురువారం నిర్వహించి న సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. అనుమతి లేకుండా నిర్మించిన భవనాలకు చట్టబద్ధ గుర్తింపు అందించేందుకు ప్రభుత్వం బీపీఎస్ స్కీమ్‌ను ప్రవేశపెట్టిందని, అర్హులైన పౌరులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని భవిష్యత్తులో ఎలాంటి చట్టపరమైన సమస్యలు రాకుండా నిర్మాణాలను రెగ్యులరైజ్ చేసుకోవాలని సూచించారు. అధికారులు దరఖాస్తుల పరిశీలనలో పారదర్శకత, వేగవంతమైన సేవలు, బాధ్యతాయుత వైఖరి పాటించాలని కమిషనర్ ఆదేశించారు. స్కీమ్ వివరాలు, అవసరమైన పత్రాలు, ఫీజు నిర్మాణం వంటి అంశాలను ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి వార్డు స్థాయిలో ప్రత్యేక సహాయక కేంద్రాలు ఏర్పాటు చేసి, దరఖాస్తులను సమయానికి స్వీకరించి త్వరితగతిన ప్రక్రియ పూర్తి చేయాలని ఆయన అన్నారు. టౌన్ ప్లానింగ్ సిబ్బంది తమ పరిధిలో ప్రతి భవనాన్ని పరిశీలించి ప్లాన్ లేని నిర్మాణాలను గుర్తించి తప్పనిసరిగా బీపీఎస్ కింద రెగ్యులరైజ్ చేయాలని ఇంచార్జ్ కమిషనర్ ఆదేశించారు. భవిష్యత్తులో అనధికార నిర్మాణాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉన్నందున అధికారులు మరింత బాధ్యతతో వ్యవహరించాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వంసులభతరం చేసిన బిల్డింగ్ రూల్స్‌తో ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం పెరిగిందని, బీపీఎస్ అమలుతో నగరపాలన మరింత సుక్రమగా మారడమే కాక నిర్మాణాలకు చట్టబద్ధ గుర్తింపు లభిస్తుందని కమిషనర్ సుధాకర్ వెల్లడించారు. ఈ సమావేశంలో ఏసిపి, టిపిఎస్, టి పి బి ఓ లు, డబ్ల్యూ పి ఆర్ ఎస్ లు, కూడాపిఓ, ఏపీవోలు, ఎల్టిపీలు, క్రెడియా, నరేడ్కో తదితరులు పాల్గొన్నారు.

# నేడు క్లీన్ విలేజ్ గ్రీన్ విలేజ్ కార్యక్రమం

**గంగవరం, పెన్ పవర్ ,నవంబర్ 20:** ఈనెల 21న మండలంలోని మొల్లేరు ఆముదాల బంద లక్కొండ గ్రామాల్లో క్లీన్ విలేజ్ గ్రీన్ విలేజ్ కార్యక్రమం చేపడుతున్నట్లు ఎంపీడీవో లక్ష్మణరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలో గల మండల స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు ఉపాధి హామీ సిబ్బంది సచివాలయం సిబ్బంది తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

# సాయిబాబా ఆలయం అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న కంబాల





**అన్న సమారాధన కార్యక్రమానికి 2,50,000 రూపాయలు విరాళం**

**కోరుకొండ, పెన్ పవర్,నవంబర్ 20:** కోరుకొండలోని రాజమహేంద్రవరం వెళ్లే రహదారి ఇండియన్ పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న సాయిబాబా ఆలయం వద్ద గురువారం నిర్వహించిన కార్తీక అన్న సమారాధన కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. తొలిత ఆలయ కమిటీ సభ్యులు, సేవకులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఆలయంలో సాయి బాబాను దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ సాయిబాబా ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా మూడు గురువారాలు పాటు తన సొంత ఖర్చులతో అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ మూడు వారాలు ఆలయం వద్ద జరిగిన అన్న సమారాధనకు అయిన ఖర్చు రెండు లక్షల యాభై వేలు రూపాయల విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, కూటమి నాయకులు దాసరి ధర్మరాజు, పెద్దాడ వెంకన్న దొర, కటకం చలం, దేశాల నరేష్, నాగ రమేష్, వీరాంజలి, కర్రి సూర్య మణికంత, మాదే హనుమంత్, దోసపాటి సుబ్బారావు, తాటికొండ సురేష్, మండే గౌతమ్, బత్తిన వీరాంజనేయులు, జాజుల నరసింహమూర్తి, పలకం శెట్టి శ్రీను, నందూరి దుర్గారావు, ఆలయ కమిటీ సభ్యులు, సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# హిడ్మా శకం ఇక్కడితో ముగిసింది







- పువర్తి గ్రామంలో హిడ్మా రాజే అంత్యక్రియలు
- విషాద ఛాయల మధ్య కన్నీటి వీడ్కోలు

**చింతూరు పెన్ పవర్ నవంబర్ 20:** మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో మంగళవారం మృతి చెందిన మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యుడు మడివి హిడ్మా, అతని భార్య రాజే మృతదేహాలను గురువారం స్వగ్రామమైన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుకుమా జిల్లా పువర్తికి తరలించారు. రంపచోడవరంలో పోస్టుమార్టం అనంతరం సిఆర్పిఎఫ్ క్యాంప్‌కు చేరుకున్న మృతదేహాలను గ్రామస్తులు స్వీకరించి తమ ఇళ్లకు తీసుకువెళ్లారు. హిడ్మా మరణవార్తతో పువర్తి గ్రామం మొత్తంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామంలోని 50 ఇళ్లకు పైగా తాళాలు వేసి కుటుంబాలు రోదనల మధ్య అంత్యక్రియలకు తరలివచ్చాయి. హిడ్మా, రాజే మృతదేహాలను చూసిన హిడ్మా తల్లి హృదయ విదారకంగా విలపించగా, బంధువుల రోదనలు గ్రామం మొత్తం మారుమోగించాయి. గ్రామంలో 80 మందికి పైగా యువకులను మావోయిస్టు మార్గంలోకి హిడ్మానే నడిపించాడని స్థానికులు




చెబుతున్నారు. సాయంత్రం జరిగిన అంత్యక్రియల్లో గ్రామ ప్రజలు అశేషంగా పాల్గొని కన్నీటి వీడ్కోలు తెలిపారు. హిడ్మా రాజే అంత్యక్రియలతో పలువురు గ్రామస్తులు హిడ్మా శకం ఇక్కడితో ముగిసింది అని భావిస్తున్నారు.

# ఐఎస్ఎన్ ను పరామర్శించిన దూలి జయరాజు మాదిగ.




**మండపేట. పెన్ పవర్.నవంబర్ 20:** మాతృ వియోగం తో బాధపడుతున్న ఐ.ఎస్.డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు, సామాజిక సేవా తత్పరులు యినపకోళ్ల సత్యనారాయణ ( ఐఎస్ఎన్) ను గురువారం ఎమ్మార్పీఎస్ - ఎంఎస్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దూలి జయరాజ్ మాదిగ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాతృమూర్తి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గోసాల ప్రసాద్ ,బొమ్ము గంగాధర్, మోరంపూడి సూరిబాబు , గోసాల వినయ్, బొట్టా వీర్రాజు, సిర్ర జోజి బాబు , మోరంపూడి అప్పలస్వామి పి.చిన్నరాజా ,గాలింకి నాగేశ్వరరావు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సోషల్ మీడియా, ముస్లిమ్స్ జేఏసీ నాయకులు సయ్యద్ అలీషా తదితరులు పాల్గొన్నారు.

# కోనసీమ తిరుమలలో కార్తీక మాసం సందడి.. వేలాది భక్తులతో వాడపల్లి





**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 20:** వాడపల్లిలోని కోనసీమ తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం కార్తీక మాసం సందర్భంగా భక్తులు పునీతంగా మారింది. అలివేలు మంగ పద్మావతి సమేతంగా స్వామి వారి దర్శనానికి తెలుగు రాష్ట్రాలనుండి భక్తులు వేలాదిగా తరలివస్తున్నారు. ఏడు వారాల వ్రతదారులు, కుటుంబ సమేత భక్తుల రద్దీతో దేవాలయం మరియు పరిసరాలు జనసందోహంగా మారాయి. గురువారం సందర్భంగా స్వామివారికి ఆలయ అర్చకులు విశిష్ట పూజలు, అర్చనలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే క్యూలైన్లు భారీగా కనిపించగా, వసంత మండపంలో నిర్వహించిన అష్టోత్తరం, కళ్యాణం దీపారాధన



కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వ్రతదారులు తీర్థప్రసాదాలు స్వీకరించి తమ కోరికలు తీర్చుకోవాలని స్వామి వద్ద మొక్కులు పెట్టుకున్నారు. భక్తుల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు పటిష్టమైన ఏర్పాట్లు చేశారు. భక్తుల వసతి కోసం తాత్కాలిక షెడ్లు, త్రాగునీటి సదుపాయాలు, పార్కింగ్ స్థలాలు, వైద్య సేవలు, రవాణా సౌకర్యాలు సమగ్రంగా అందుబాటులో ఉంచారు. భక్తులు సౌకర్యంగా దర్శనం పూర్తిచేసుకునేందుకు వాహనాలను కూడా ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్టు ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఉప కమిషనర్ నల్ల సూర్య చక్రధర్ రావు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్నదాన ప్రసాదం భక్తుల్ని మరింత ఆనందపరిచింది. రోజూ వందలాది మంది ఈ సేవను స్వీకరిస్తున్నారు. కార్తీక మాసం కావడంతో వాడపల్లి క్షేత్రం ఆధ్యాత్మిక కాంతులతో నిండిపోయి తిరుమల వాతావరణాన్ని తలపిస్తూ ఉంది.

# పాకిస్తాన్ క్రికెటర్‌తో హర్భజన్ సింగ్ షేక్ హ్యాండ్.. నెటిజన్స్ విమర్శలు



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ విమర్శలకు గురవుతున్నాడు. పాకిస్తాన్ క్రికెటర్ షానవాజ్ దహానీతో షేక్ హ్యాండ్ ఇవ్వడమే ఇందుకు కారణం. హర్భజన్ ప్రస్తుతం అబుదాబి T10 లీగ్‌లో ఆస్పిన్ స్టాలియన్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. చివరి ఓవర్‌లో ఆస్పిన్ స్టాలియన్స్ కు ఎనిమిది పరుగులు అవసరం. ఈ దశలో పాకిస్థాన్ ఫాస్ట్ బౌలర్ దహానీ అద్భుతంగా బౌలింగ్ చేసి జట్టు నార్తర్న్ వారియర్స్ కు విజయాన్ని అందించాడు. మ్యాచ్ ముగిసిన తర్వాత హర్భజన్ సింగ్ పాకిస్తాన్ క్రికెటర్ దహానీతో షేక్ హ్యాండ్ ఇచ్చిన వీడియో వైరల్ అవుతోంది. 2025 ఆసియా కప్ క్రికెట్ లో భారత ప్లేయర్స్ పాకిస్థాన్ జట్టుకు షేక్ హ్యాండ్ ఇవ్వని సంగతి తెలిసిందే. మూడు మ్యాచ్ లు ఆడినప్పటికీ ఒక్క మ్యాచ్ లో కూడా షేక్ హ్యాండ్ ఇవ్వకుండా పాకిస్థాన్ ను దూరం పెట్టారు. ఆ తర్వాత భారత మహిళల క్రికెట్ జట్టు కూడా మెన్స్ నే ఫాలో అయింది. భారత్ వేదికగా జరిగిన వరల్డ్ కప్ లో పాకిస్థాన్ మహిళలకు షేక్ హ్యాండ్ ఇవ్వలేదు. అయితే హర్భజన్ మాత్రం షేక్ హ్యాండ్ ఇవ్వడంతో నెటిజన్స్ ఈ సీనియర్ ప్లేయర్ పై విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ సంవత్సరం ప్రారంభంలో జరిగిన ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ ఫైనల్‌లో భారత లెజెండ్స్.. పాకిస్తాన్ లెజెండ్స్‌తో మ్యాచ్ ఆడడానికి నిరాకరించింది. ఈ టీంలో హర్భజన్ కూడా ఉన్నాడు.

ఈ మ్యాచ్ విషయానికి వస్తే.. ఆస్పిన్ స్టాలియన్స్ పై నార్తర్న్ వారియర్స్ నాలుగు పరుగుల తేడాతో విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన నార్తర్న్ వారియర్స్ నిర్ణీత 10 ఓవర్లలో వికెట్ నష్టానికి 114 పరుగులు చేసింది. ఛేజింగ్ లో ఆస్పిన్ స్టాలియన్స్ 10 ఓవర్లలో 110 పరుగులు చేసి ఓడిపోయింది. చివరి ఓవర్ వరకు మ్యాచ్ ఆస్పిన్ స్టాలియన్స్ చేతిలోనే ఉంది. అయితే చివరి ఓవర్లో దహానీ.. హర్భజన్ సింగ్ వికెట్ తో సహా మూడు వికెట్లు పడగొట్టి వారియర్స్ కు విజయాన్ని అందించాడు. దహానీకి (2/10)కి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.

# ఐపీఎల్ వేలం ఆపేయండి: వేలం, లీగ్ మార్పుపై రాబిన్ ఊతప్ప కీలక సూచనలు

- **ఐపీఎల్‌లో వేలం ప్రక్రియను తొలగించాలన్న రాబిన్ ఊతప్ప**
- **ఏడాది పొడవునా ఆటగాళ్లను కొనుగోలు చేయడానికి వీలు కల్పించాలన్న ఊతప్ప**
- **రెండున్నర నెలల లీగ్ నుంచి ఆరు నెలల లీగ్‌గా మార్చాలని సూచన**



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ వేలంపై మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప కీలక వ్యాఖ్యలు చేశాడు. ఐపీఎల్‌ను ఆరు నెలల లీగ్‌గా మార్చాలని ఆయన సూచించాడు. మారుతున్న కాలానుగుణంగా మార్పులు చేయాలని అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్‌లో వేలం ప్రక్రియను తొలగించి, ఏడాది పొడవునా ఆటగాళ్లను కొనుగోలు చేసుకోవడానికి వీలు కల్పించి, డ్రాఫ్ట్ సిస్టమ్‌కు మార్చాలని ఆయన అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్‌ను రెండున్నర నెలల లీగ్ నుంచి ఆరు నెలల లీగ్‌గా మార్చాలని సూచించాడు.ఐపీఎల్‌ను స్టార్టప్ దశకు మించి తీసుకు వెళ్లడం లేదని ఆయన వ్యాఖ్యానించాడు. ఐపీఎల్ ప్రపంచంలోనే అగ్రగామి క్రికెట్ లీగ్ అని, మారుతున్న కాలానికి తగినట్లుగా ఆలోచనలు చేయాలని అన్నాడు. వేలం ప్రక్రియను నిలిపివేసి, సంవత్సరం పొడవునా ట్రేడ్ విండోను తెరిచి ఉంచాలని సూచించాడు. వేలం పద్ధతిని పక్కన పెట్టి డ్రాఫ్ట్ సిస్టమ్‌ను తీసుకు రావాలని అన్నాడు. తాను ఐపీఎల్ ఆడుతున్నప్పటి నుంచి ఈ విషయాన్ని చెబుతూనే ఉన్నానని ఆయన గుర్తు చేశాడు.వారు టీవీ వినోదం గురించి మాత్రమే ఆలోచిస్తున్నట్లుగా ఉందని, డ్రాఫ్ట్ విధానం అంతకంటే గొప్పదని ఆయన అన్నాడు. ఇది అభిమానులను తప్పకుండా ఆకట్టుకుంటుందని, దీనిని అమలు చేయాలని సూచించాడు. మధ్యలో అంతర్జాతీయ మ్యాచ్‌లు ఉండవచ్చని, కానీ ఐపీఎల్ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించాడు.

# చరిత్ర సృష్టించిన ముష్ఫికర్ రహీమ్.. బంగ్లాదేశ్ నుంచి తొలి క్రికెటర్‌గా ఘనత

- **వందో టెస్టులో శతకంతో మెరిసిన ముష్ఫికర్ రహీమ్**
- **ఐర్లాండ్‌తో జరుగుతున్న టెస్టులో అరుదైన ఘనత**
- **ఈ రికార్డు సాధించిన తొలి బంగ్లాదేశ్ క్రికెటర్**
- **ప్రపంచంలో ఈ ఫీట్ అందుకున్న 11వ ఆటగాడిగా రికార్డు**




**హైదరాబాద్ పెన్ పవర్:** బంగ్లాదేశ్ సీనియర్ క్రికెటర్, వికెట్ కీపర్ బ్యాటర్ ముష్ఫికర్ రహీమ్ తన కెరీర్‌లో అరుదైన మైలురాయిని అందుకున్నాడు. తన వందో టెస్ట్ మ్యాచ్‌లో సెంచరీ సాధించి చరిత్ర సృష్టించాడు. ఐర్లాండ్‌తో మిర్పూర్‌లోని షేర్-ఎ-బంగ్లా స్టేడియం వేదికగా జరుగుతున్న తొలి టెస్టులో ఈ ఘనత సాధించాడు. రెండో రోజు ఆటలో 106 పరుగుల వద్ద ఔటైన ముష్ఫికర్, వందో టెస్టులో శతకం బాదిన తొలి బంగ్లాదేశ్ ఆటగాడిగా, ప్రపంచంలో 11వ క్రికెటర్‌గా రికార్డుల్లోకి ఎక్కాడు.తొలి రోజు ఆట ముగిసే సమయానికి 99 పరుగుల వద్ద నాటౌట్‌గా నిలిచిన ముష్ఫికర్, రెండో రోజు తన శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. తర్వాతి ఓవర్‌లో సింగిల్ తీసి సెంచరీ మార్క్ అందుకోగానే స్టేడియం మొత్తం హర్షాతిరేకాలతో మార్మోగింది. అతను నెమ్మదిగా ఆడతాడని, కచ్చితంగా సెంచరీ చేస్తాడని బంగ్లా మాజీ కెప్టెన్ మోమినుల్ హక్ ముందురోజే చెప్పిన మాట నిజమైంది.ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా కేవలం 10 మంది మాత్రమే తమ వందో టెస్టులో సెంచరీ చేయగలిగారు. ఆస్ట్రేలియా ఆటగాడు డేవిడ్ వార్నర్ 2022లో దక్షిణాఫ్రికాపై ఈ ఘనత సాధించగా, ఇప్పుడు ముష్ఫికర్ ఆ జాబితాలో చేరాడు. ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ తన వందో టెస్టులోని రెండు ఇన్నింగ్స్‌లలోనూ సెంచరీలు చేయడం విశేషం. జో రూట్, హషీమ్ ఆమ్లా, ఇంజమామ్ ఉల్ హక్, జావేద్ మియాందాద్ వంటి దిగ్గజాలు ఈ జాబితాలో ఉన్నారు. అయితే, ఇప్పటివరకు ఒక్క భారత ఆటగాడు కూడా ఈ రికార్డును అందుకోలేకపోవడం గమనార్హం.



గ్లామరస్ ఈవెంట్‌లో క్రిస్టల్-అలంకరించిన గౌనులో అవ్నీత్ కౌర్ స్టన్స్

# గ్లోబల్ ప్లాన్ లో నాని బిగ్ స్టెప్



'దసరా' సినిమాతో తనలోని మాస్ యాంగిల్ ను పరిచయం చేసిన నేచురల్ స్టార్ నాని, ఇప్పుడు తన టార్గెట్ ను మరింత పెంచేశాడు. కేవలం పాన్ ఇండియా స్టార్ గా మిగిలిపోకుండా, గ్లోబల్ బాక్సాఫీస్ ను టచ్ చేయాలనే కసి అతనిలో కనిపిస్తోంది. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందుతున్న 'ది ప్యారడైజ్' సినిమా కోసం నాని వేస్తున్న ప్లాన్స్ చూస్తుంటే, టాలీవుడ్ నుంచి మరో అంతర్జాతీయ స్థాయి సినిమా రాబోతోందనిపిస్తోంది.

ఈ సినిమాను నాని కెరీర్ లోనే అత్యంత భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఎస్ ఎల్ వి సినిమాస్ అధినేత సుధాకర్ చెరుకూరి ఎక్కడా రాజీ పడకుండా ఖర్చు చేస్తున్నారు. అయితే పెట్టిన బడ్జెట్ వెనక్కి రావాలంటే కేవలం మన మార్కెట్ సరిపోదు. అందుకే సినిమాను ఇంటర్నేషనల్ ఆడియన్స్ కు రీచ్ అయ్యేలా ప్రమోట్ చేయాలని టీమ్ డిసైడ్ అయ్యిందట. కథలో ఉన్న ఎమోషన్, రా యాక్షన్ యూనివర్సల్ గా అందరికీ కనెక్ట్ అవుతుందని నాని బలంగా నమ్ముతున్నారు.

దీనికోసం ఒక సరికొత్త ప్రమోషనల్ స్ట్రాటజీని సిద్ధం చేస్తున్నారు. లోకల్ మీడియాకే పరిమితం కాకుండా, ఇంటర్నేషనల్ మీడియాను, పాపులర్ సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లను ఈ సినిమా ప్రమోషన్స్ కోసం ఆహ్వానించాలనే ఆలోచనలో ఉన్నారు. వారికి స్పెషల్ గా సినిమాలోని కొన్ని హై ఆక్టేన్ సీన్స్, మేకింగ్ వీడియోలు చూపించి, వెస్ట్ లో బజ్ క్రియేట్ చేయాలనేది ప్లాన్.

అంతేకాదు, ఈ సినిమా కోసం ఏకంగా హాలీవుడ్ స్టార్ 'రయాన్ రెనాల్డ్స్' పేరును తెరపైకి తీసుకురావడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. సినిమాను గ్లోబల్ గా ప్రెజెంట్ చేయడానికి లేదా ప్రమోషన్స్ లో భాగం చేయడానికి నాని టీమ్ ఆయన్ను సంప్రదించిందట. ఈ డీల్ ఇంకా ఓకే అవ్వకపోయినా, అసలు నాని టీమ్ ఆలోచనలే హాలీవుడ్ రేంజ్ లో ఉన్నాయని దీన్ని బట్టి అర్థమవుతోంది.

రీసెంట్ గా రిలీజైన 'స్పార్క్ ఆఫ్ ప్యారడైజ్' గ్లింప్స్ చూస్తే ఆ క్వాలిటీ ఏంటో అర్థమవుతుంది. అనిరుధ్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్, శ్రీకాంత్ ఓదెల టేకింగ్ హాలీవుడ్ యాక్షన్ సినిమాలకు ఏమాత్రం తీసిపోని విధంగా ఉన్నాయి. కంటెంట్ లో ఆ దమ్ము ఉంది కాబట్టే, నాని ఇంత పెద్ద రిస్క్ చేయడానికి ధైర్యం చేస్తున్నాడు. మొత్తానికి 'ది ప్యారడైజ్' ఇప్పుడు కేవలం ఒక తెలుగు సినిమా కాదు, అదొక గ్లోబల్ ప్రాజెక్ట్. మార్చి 26, 2026న రిలీజ్ కానున్న ఈ సినిమా కోసం చేస్తున్న ఈ ప్రయత్నాలు ఫలిస్తే, నాని రేంజ్ ఊహించని స్థాయికి వెళ్లడం ఖాయం. మరి ఈ 'గ్లోబల్ స్కెచ్' ఎంతవరకు వర్కవుట్ అవుతుందో చూడాలి.



ఐశ్వర్య మీనన్ యొక్క తాజా బ్రౌన్ దుస్తుల ఆన్‌లైన్‌లో హృదయాలను గెలుచుకుంది

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers, Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 1-17-1, Badeti Ramana Street, Near Mla House, 30th Word, Thadepalligudem , Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2834, E-Mail : Editorpenpower@Gmail.Com, Mobile: 9059465965